Reg. No. 1118.

విడిపత్రిక అణ్ణర

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Saturday, 27-11-1943 No. 200

315854

'కల్లుముంతలు మాకొద్దు'

ఏడువేల గ్రామాలప్రజలు ప్రభుత్వానికి మొరపెట్టుకోవాలెనని సి. ఆర్. ఉద్బోధ

చెన్నపురి, నవంబరు 27:—

"కల్లుముంతలు మా కొద్దు, మా ఇళ్లూ, వళ్లూ గుల్ల జేసిన కల్లు పాకలు మళ్లీ మా కళ్లకు ప్రత్యక్షం చెయ్యకండి. మమ్మల్ని కనికరించి ఈ విధంగా బ్రతక నియ్యండి - అని కడప, చిత్తూరు, సేలం, ఉత్తర ఆర్కాటు జిల్లాలలో వుండే ఏడువేల గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి వెంటనే వూదరబెట్టాలి." అని మాజీప్రధాని శ్రీ సి. రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం యువకసమాజఆధ్వర్యాన హిందీప్రచారసభ త్యాగరాయనగరంలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు.

సభకు స్త్రీలు, పురుషులు హెచ్చుగా వచ్చారు. శ్రీ టి. జి. కృష్ణమాచారిగారు అధ్యక్షతవహించారు.

శ్రీ సి. రాజగోపాలాచారిగారు దాదాపు ఒక అరగంట ఆరవంలో మాట్లాడుతూ ఇల్లా చెప్పారు:-ఇల్లాంటి మొరలపల్ల ప్రయోజనం వుంటుందా అనేనిస్పృహ వద్దు వెనుకస్వరాజ్యం కావాలి, కావాలి అంటే మనమొరలాలించారా అనే మనోవ్యథ అక్కర లేదు. జాగ్రుజిల్లాలలోనూ ఏడువేలగ్రామాల ప్రజలు కల్లు ముంతలు మా కొద్దు. కల్లు పాకలు మళ్ళీ మాకళ్లకు ప్రత్యక్షం చెయ్యకండి అని ఒక్కపెట్టుగా వూదర పెడుతూన్నంటే కల్లుపాటలు పాడించటానికి, పాకలను తెరిపించటానికి ఏ ప్రభుత్వానికి గుండెలు వుంటాయి? మనం ప్రభుత్వాన్ని అపలేమనేభయం యెందుకు? మనుష్యుడు గట్టిగా తెలుచుకుంటే సాధించలేని కార్యమన్నదే లేదు. ధైర్యంగా యువకులు ఈ మహాత్తర కార్యానికి పూనుకొని ప్రజలను మేల్కొల్పి జాగరూకులను చెయ్యాలి.

అన్యాయం

ప్రజలు వేలకొద్దినుహజర్లను,లక్షలకొద్దీ సంతకాలుచేసి గవర్నరుగారికి పంపాలి. కల్లుపాటల ఏర్పాట్లపు వచ్చినవుద్యోగులకు ఎక్కడమాచిగా ఏగోడమీద చూచినా "కల్లుపాకలు మాకొద్దు" అనేమాటలు భూతంలాగా పెద్దపెద్దఅక్షరాలతో కనిపించేట్లు చెయ్యాలి. బహిరంగసభలు జరపాలి. తీర్మానాలు చెయ్యాలి. జాల్గుమండలాల్లోనూ ప్రభుత్వనట్టానికి బ్రహ్మాండమైన ప్రతిఘటన ప్రచారాన్ని సాగించాలి. అమ్మకాలపన్ను అల్లా వుంచి ఏ కారణం లేకుండా సుఖంగా కాలక్షేపము చేస్తున్న ప్రజలకు మద్యనిషేధం రద్దు చేసి, కల్లుపాకలు తెరచి కష్టాలు తీసుకరావటం అన్యాయం, అక్రమం.

చట్టాన్ని ఆవెయ్యాలి

ప్రజలం దీనికి ప్రతికూలురని తెలిసేప్రభుత్వంవారు మామూలు ఓట్లులకు జరిపే లాంఛనాలను గూడా అతిక్రమించారు. ప్రజాభిప్రాయం ఏమి అని తెలుసుకోదలచుకోలేదు. తెలుసుకుంటే తమ ఆటలు సాగవని తెలుసు. మద్యనిషేధానికి ప్రజలంతా అంగీకరించారు. అన్నిపార్టీలు ఆమోదించినయ్. హిందూధర్మశాస్త్రం, ముస్లింల ఖురాను సురాపానం అధర్మం అని ఘోషిస్తున్నయ్. బీదజనం గూడా కల్లు తమకటుంబాలను దివాళా తీయించేదని గుర్తించారు. ఇల్లాంటి పరిస్థితులలో ప్రభుత్వం మద్యనిషేధచట్టాన్ని రద్దు చెయ్యటం సాహసం. ఈ చట్టం అమలు జరగకుండా తక్షణమే ప్రజలంతా పూనుకోవాలి." (దీర్ఘహర్షం)

శ్రీ టి.టి. కృష్ణమాచారిగారు ప్రభుత్వం తప్పుత్రోవ త్రొక్కినారనీ, ఆదారి వదలకపోతే, యువకులు పికెటింగ్ చెయ్యాలన్నారు. అవసరమైతే ఖైదుకు పోవటానికి గూడా సిద్ధపడవలెనన్నారు. శ్రీ కె. సుబ్రహ్మణ్యం గారి అభివందనాలతో సభ ముగిసింది.

ఏ పార్టీమంత్రివర్గం వున్నా ఈ అన్యాయం జరిగివుండదు

మదరాసు, నవంబరు 27:—

ఆంధ్ర వాణిజ్యసంఘం వారు యేర్పాటు చేసిన బహిరంగ సభయందు గోఖలేహాలులో నిన్న సాయంకాలం అధ్యక్షత వహించిన సామి వెంకటాచలంచెట్టిగారు, మద్యనిషేధచట్టం రద్దు చేయుటను, వస్తునిక్రయం పన్ను వృద్ధిచేయుటను నిరసించుచు, ఆడ్వైజరుల ప్రభుత్వానికి స్వస్తి చెప్పి యింకేపార్టీలైనా మంత్రివర్గం ఏర్పరచాలని కోరిరి.

రాజగోపాలాచారిగారు మద్యనిషేధం ప్రారంభించినపుడే, ఆ రాబడితోటు పూర్తి చేస్తేగాని గవర్నరు అందు కంగీకరింపమని తలంచి, ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యంచేసి వస్తునిక్రయం పన్ను విధించిరి. అనాడే తాను కాకినాడ సభలో కాంగ్రెసు మంత్రివర్గం స్థిరంగానుండే స్థిరసంకల్పం ఉంటే గాని యీ పన్ను విధించరాదని హెచ్చరించి యుంటినని, చెట్టిగారు తెలిపిరి. కాంగ్రెసు మంత్రివర్గము రాజీనామా నిచ్చుటే గొప్ప పొరబాటనియు, యిపు డీ అడ్వైజరుల ప్రభుత్వం ప్రజాభీష్టాన్ని నిర్లక్ష్యంచేసి, మద్యనిషేధాన్ని తొలగించి, పన్ను యెక్కువ చేసిరనియు తెలిపిరి. ఇపుడు బాధ్యతగల నాయకులందరు, ఎటువంటి చిన్న సంస్థయందైన ప్రజాప్రతినిధులగ ఎపుడు పనిచేసిన వారయినా సరే, యీ ప్రభుత్వ చర్యను నిరసించి, అధికారవర్గమును మార్చే యేర్పాటులు చేయాలి. ప్రస్తుతమున్న సంకుచితాధికారములతో నైనా ప్రజాప్రతినిధులు మంత్రి పదవులను స్వీకరించాలనియు, ఏపార్టీకి చేరిన మంత్రివర్గమైనా సరే అధికారంలో వుండియున్న ఇట్టి అన్యాయం జరిగియుండదనియు వెంకటాచలం శెట్టిగారు చెప్పిరి.

వర్తకులను హింసించుట

కాంగ్రెసు మంత్రులు వెడలిపోయినాక ప్రభుత్వంవారు ప్రజాభిమతిని బడయుటకు వస్తునిక్రయపన్ను ముందుతగ్గించిరి. కొనియిపుడుయెక్కువచేసిరి. దానికేవో కారణాలు చెప్పుదురు. కాని అవి సరిగావు. ఈ పన్ను వస్తువులుకొనినే ప్రజలవద్దనే వసూలుచేసినా దానివలన వర్తకులకు చాలా చిక్కులు గలవు. ఇపుడుండే కంట్రోలు, గ్రొత్తపన్నుల విపరీత పరిస్థితులలో వర్తకులను హింసించుటకు హెల్తుశాఖ బంట్రోతు వద్దనుండి ప్రభుత్వ పభ్యనివరకు అందరు మొనగాళ్లే. మదరాసు ప్రభుత్వంవారు బియ్యం లోకువ్యాపారస్తులను తొలగించి తామే సరఫరా చేకరించి కుంచే యేర్పాటుచేసిరి. ఇది ఎంతకాలం కొనసాగునో తెలియదు. ఎక్కువలాభాలు తీయరాదని వర్తకులను హెచ్చరించి శిక్షింతురు. కాని పంజాబునుండి బెంగాలుకి బియ్యం రవాణా చేయుటకు కేంద్ర ప్రభుత్వం అనుమతి పత్రంపై సంతకం చేసినందున మణుగికి రూ 1-8-3 కొనిన లాభంపొంది లక్షలకొలది ఆర్జించినట్లు కేంద్ర శాసనసభ చర్చలో రుజువయింది. ఇట్టి అన్యాయాలు జరుగనివ్వరాదు.

కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా నిచ్చినప్పటినుండి దేశంలో నాయకులు

(4-వ పేజి చూడుడు)

గర్భనాల్ (రిజిస్టర్డు)

గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులకు అమోఘమైన చికిత్స.

ఒకసారి వాడిచూచిన దానిసుగుణము తెలియగలదు.

కెమిస్టు లందరివద్ద దొరకును.

కాట్పి (సి. పి.) నుండి ఒక స్త్రీ వ్రాయుచున్నది:—మీమందు నాకు బాగా పనిచేసినది. వీపులోను, పొత్తికడుపులోను భరింపరాని బాధయుండెడిది. ఇంగ్లీషుమందులు యెన్ని తీసికున్నను ప్రయోజనం లేకపోయెను. నా స్నేహితురాలొకరు మీమందును గురించి చెప్పగా నేను వాడితిని. ఇపుడు బాగా స్వస్థత చేకూరినది. నేను దానిని కొంతమంది నా స్నేహితురాండ్రకు గూడ శిఫారసు చేయుచున్నాను.

(సం.).....

విజయ ఫార్మసీ, — త్రిచూరు.

భారతక్షామం: లోకోద్ధరణసంఘపు బాధ్యత

చర్చజరుపుటకు వీలు లేదని బ్రిటను ప్రతినిధుల అభిప్రాయం

భారతఆహారసమస్యపట్ల ఇతర రాజ్యప్రతినిధుల సానుభూతి

అమెరికాలోని ఇండియాలీగు అధ్యక్షుని ప్రకటన

అట్లాంటిక్ సిటీ, నవంబరు 26—

లోకోద్ధరణసంఘంలో ఇండియా ఋణనివారణ ప్రస్తావనకు అనుకూల వాతావరణం కల్పించవలసిన అవసరంపై అమెరికాలోని ఇండియా లీగ్ అధ్యక్షుడు సర్దార్ సింగ్ ఈ విధంగా పత్రికాప్రతినిధుల సభలో ఒక ప్రకటన చేశాడు.

"మిత్రరాజ్యసేనలు నాజీబంధనము త్రిగిలిగించిన దేశముల ప్రజలకు సహాయపడడం మాత్రమే లోకోద్ధరణసంఘపు ఉద్దేశ్యమని సంఘాధ్యక్షుడు నాకు తెలియజేశాడు. 1942 నవంబర్ తొమ్మిదవ తేదీన సంఘంలోని వివిధ రాజ్యప్రతినిధులు కలిసి అనుకున్నది అంతవరకేనని ఆయన వెల్లడిచేశాడు. అందుకు భిన్నంగా సంఘపు వ్యవహారాన్ని విస్తరింపచేయడానికి ప్రస్తుతంసమావేశంలో వుండే సంఘకార్యవర్గానికిఅధికారంలేదట.

ఇండియాకు ఆహారం రవాణా

కెనడానుంచి లేక ఆస్ట్రేలియానుంచి భారతక్షామ నివారణార్థం ఆహారరవాణా చేయవచ్చునని సర్దార్ సింగ్ అభిప్రాయపడినాడు. "వెంటనే లోకోద్ధరణసంఘానికి అది వీలుపడకపోవచ్చును. కాని సుముఖమైన వైఖరిని కన్పరచవచ్చును గదా! ఈ విషయమై సానుభూతి చూపేవారుంటేనే ఈ ప్రశ్నగూర్చి ప్రస్తావన జరుపడం ఉచితమని భారత ప్రభుత్వ ప్రతినిధి సర్. బాజ్‌పాయిగారి అభిప్రాయమై యున్నది. వారు తెలిసినంత వరకు ఈ విషయమై ప్రతివారు ఇండియాపట్ల సానుభూతి గలిగి వున్నారు. ఎందుకని ఇంకా లోకోద్ధరణ సంఘంలో ఈప్రశ్న ఎవరూ తీసుకరాలేదని ప్రశ్నిస్తున్నారు." అని ఇండియాలీగ్ అధ్యక్షుడు చెప్పినాడు.

సంఘాధ్యక్షునికి సింగ్ లేఖ

తన ప్రతిపాదనకు కార్యఅనుకూల వాతావరణం ఏర్పడిందని నమ్మకం కలిగితేనేతప్ప భారతప్రతినిధి సర్. గిరిజాశంకర్ బాజ్‌పాయ్ భారత ఋణవిచారణను సంఘ కార్యవర్గంలో ప్రస్తావించడని సంఘాధ్యక్షునికి సర్దార్‌సింగ్ తెలియజేశాడు.

యుద్ధంవల్లనే ఇండియాలో ఋణపరిస్థితి ఏర్పడింది గనక ఇండియాలో ఋణనివారణ సైతం లోకోద్ధరణసంఘ వ్యవహారంలోకి రాగలదని సర్దార్ సింగు సంఘాధ్యక్షునికి సూచించాడు.

సంఘంలో ఆ ప్రస్తావనవస్తే, తను తప్పక దానికి మద్దతు చేస్తానని చైనా ప్రతినిధి డా॥ సియాంగు ప్రకటించాడు.

లోకోద్ధరణ సంఘానికి సంబంధించిన ఒక అధికారి ఇలా ప్రకటించాడట: "సంఘ కార్యవర్గంలో భారత ఋణనివారణ ప్రస్తావన వచ్చేటట్లు అగుపిస్తున్నది."

చైనా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు, చిలీ, మెక్సికో ద. అ. ప్రతినిధులు సైతం భారతప్రతినిధి ప్రతిపాదనకు ఆమోదం తెల్పుతామని ప్రకటించియున్నారు.

బ్రిటను ప్రతినిధి ప్రకటన

అట్లాంటిక్‌నగరం, నవంబరు 27:—

భారతదేశానికి వస్తుసామగ్రిని సప్లయి చెయ్యటంలో కోశ్ఠరణ సంఘంయొక్క పనికాదని స్పష్టంగా గ్రహించవలసియున్నదని యిచ్చటనున్న బ్రిటిషు ప్రతినిధి యనుకర్నల్ లెవలిన్‌గారు గత శుక్రవారంరాత్రి ఒక ప్రకటనచేశారు.

ఈ సందర్భంలో లెవలిను గారు తమ అభిప్రాయాలను ప్రకటిస్తూ, ఇల్లా చెప్పారు. భారతదేశంలోని క్లిష్టపరిస్థితులను పరిష్కరించే నిమిత్తమై ఈ సభలో తీర్మానం ప్రతిపాదించుట అప్రస్తుతము. ఒకవేళ ఏదైనా తీర్మానం ఈసభలో చేయబడినను, అందువల్ల భారతదేశానికి ప్రత్యక్ష వ్యవహారాల్లో కనిపించేప్రయోజనంవుండదు. భారతదేశంలో ప్రజలకు ఏర్పడిన చిక్కులు ముఖ్యంగా ఈ యుద్ధంవల్ల ఏర్పడినవి. వారికి సరుకులను సప్లయిచేయుటలో చిక్కులులేవు గాని రవాణాచేయుటకు తగినన్ని నావలు లభించటంలేదు. భారతదేశానికి సాధ్యమైనన్ని ఆహారపదార్థాలను రవాణాచేయుటకు యేర్పాటులు జరుగుతున్నాయని ఇటీవల పార్లమెంటులో చెప్పారు. భారతదేశంలో డిసెంబరు ఆఖరుకుగాని జనవరి ప్రారంభానికి గాని లభిస్తుండి. ఈసాలు పంటగూడా చాలా బాగా వున్నదని తెలుస్తోంది. కాబట్టి చేయబోయే ఏర్పాట్లనల్లా, రాబోయే పంటవల్లా భారతదేశంలోని దుస్థితి చాలావరకు తొలగిపోగలదు.

రూజువెల్టు, స్టాలిన్ చర్చిల్ సమావేశం

ఛాంగైషేక్‌గారికి ఆహ్వానం

న్యూయార్కు, నవంబరు 26:—

రూజువెల్టు స్టాలిను చర్చిలుగార్ల మధ్య జరిగే త్రైరాజ్యసభకు జనరలు ఛాంగైషేక్ గారు ఆహ్వానింపబడిరని వార్త తెలిసినట్లు లండనునుండి న్యూయార్కుపైన్నుసు సమాచారం అందెను.

ఫార్మోజా దీవిపై మిత్ర విమానదాడి

లండను, నవంబరు 26:—

చైనా కోస్తామీద ఉండే హాంకాంగు రేవుకు తూర్పుగానున్న ఫార్మోజా అనే జపానువారి దీవిమీదపై మిత్రవిమానాలు వెళ్లి బాంబులు జేసినవని జపాను వార్తాసంఘం ప్రకటించింది.

ఇది 14 వేల చదరపుమైళ్ల వైశాల్యంగల దీవి. 50 లక్షల జనాభాగలది. ఈ దీవిమీద ఒక సంవత్సరం క్రిందట మిత్రవిమానదాడి జరిగినట్లుగా ఒకవార్త వచ్చింది. గాని దానిని అధికార్లు ధ్రువపరచి యుండలేదు. కనుక ఫార్మోజా దీవిమీద మిత్రవిమానదాడి జరుగుట కిదియే మొదటి పర్యాయం.

మధ్యధరాలో ముమ్మర యుద్ధచర్యల ఆసన్నం

లండన్, నవంబరు 27:—

మధ్యధరాలో ముమ్మరయుద్ధ చర్యలు జరిగే తరుణం ఆసన్నమైయున్నదనే భావమును లాలీసీనుండి యిప్పుడే అందిన సమాచారం బలపరుస్తున్నదని విమీరేడియో శుక్రవారంరాత్రి చెప్పెను. దీర్ఘకాలముగా విశేషసంచలనంలేనట్టి జిబ్రాల్టరుకు బ్రిటిషు నావలు, రెండు క్రూయిజర్లు, సామగ్రినావలు యిపుడే చేరియున్నవనియు అందువల్ల విశేషమైన యుద్ధచర్యలు జరుగవచ్చునని యూహింపబడుచున్నది.

పంజాబులో రాజప్రతినిధి పర్యటనం

గ్రామస్థుల స్థితిగతులు తెలిసికొనవలెనను ఆదుర్దా

[లాహోరు, నవంబరు 26:—

నేటి ఉదయము రాజప్రతినిధి లాహోరు జిల్లాయందలి చంద్రయు, లూలియానీ గ్రామములను తిలకించెను.

గతమాసము రాజప్రతినిధి బెంగాలులో చూచిన గ్రామములవలె గాక సంపన్నులగు కర్షకబృందముతో నిండియున్న గ్రామములనుచూచు నవకాశము నేడు రాజప్రతినిధికి కలిగెను. రాజప్రతినిధి రాక సందర్భమున ముందుయేర్పాటులేమియు జరుగలేదు. ఈ కారణముచేత గ్రామస్థుల జీవితమును రాజప్రతినిధి యథాతథముగా చూడగలిగెను.

ప్రజలఆశ్చర్యం

పంజాబుగవర్నరు, లాహోరు డివిజనకమిషనర్లతో సహా రాజప్రతినిధి గ్రామచావడిదగ్గర విచ్చేసినప్పుడు చంద్రాయిగ్రామప్రజలు దిగ్భ్రమనొందిరి. అందరు ఆశ్చర్యచకితులగుచుండగా రాజప్రతినిధి ఒకసందులోని యిటిలో ప్రవేశించి రొట్టెలుంకాల్చుచుండిన ఒకస్త్రీని చూచెను. వెంటనేఆమె ముఖముపై ముసుగువేసుకొనెను. తరువాతి రాజప్రతినిధిఒకపిండిమరను,మరియొక యింటిని చూచి రెండవ గ్రామమునకు వెడలెను.

లూలియానీ అను ఈ గ్రామము మొదటి గ్రామము కంటె చాలా పెద్దది. చరిత్రప్రసిద్ధమైనది గూడను. మొదటి నిశ్శబ్ద యుద్ధానంతరము సంధిపత్రములో సంతకము చేసిన గవర్నరు జనరలు హార్డింజి ప్రభువు 1846 సం॥న ఈ గ్రామమునకు వెళ్లియుండెను. ఇచ్చట కానూరు సబ్ డివిజనల ఆఫీసరు రాజప్రతినిధికి స్వాగతమొసంగి తాలూకాయందలి ప్రముఖులను రాజప్రతినిధి కౌంగిలించెను. అనంతరము రాజప్రతినిధి గ్రామబజారుకు వెళ్లి చాలా దుకాణముల వద్దఆగెను. గ్రామమునందలి కొన్ని గృహములను, ఆసుపత్రులను మాధ్యమిక పాఠశాలను పరీక్షించెను. పిల్లలమిత్రాయికై గవర్నరు ప్రధానోపాధ్యాయునికి కొంత పైకమిచ్చి రాజప్రతినిధి గౌరవార్థము ఆనాటికి పాఠశాల మూసివేయవలసినదిగా కోరెను. ఒక కూనికేసు విషయమై దర్యాప్తు జరుగుచున్న పోలీసు స్టేషనుకుగూడ రాజప్రతినిధి వెళ్లెను.

రాజప్రతినిధి లాహోరుకు తిరిగి వెళ్లుచుండగా జనసమూహములు రాజమార్గమునకిరువైపులనిలచి జయజయ ధ్వానములు గావించిరి.

యుద్ధవ్యవహారంలో భారతీయులకు ఇతరులతో సమానస్థానం లభించివుండిన యెడల స్వేచ్ఛననుభవించు ఇతర దేశములందలి వారివలెనే మనము యుద్ధసన్నాహములో మిత్రమండలికి చేదోడు వాదోడుగా పాల్గొనివుందుము.

జాతీయ విద్యావిధానము

పిదప సాప్రూ విధానమునుగురించి ఉపన్యాసకు లిట్లు నుడివిరి:

"విద్యాశాఖలో ప్రభుత్వమునకు సలహాదారుడైన జాన్ సాప్రూ రచించిన విద్యావిధానము సర్వోత్తమమైనది. దానిని ఆమలు జరుపుటకు ఏడాదికి 200 కోట్లరూప్యములు వ్యయమగును. మనదేశపు ఆర్థికవ్యవహారము చక్కబడినచో ఆసొమ్మును విద్యకై వినియోగించుట దుష్కరము కానేరదు. మనము పటిష్టమైనే ప్రవర్తించి, అనేక విధానములను త్రోసిరాజన్నట్లు ఈ సాప్రూ విధానమును సైతం ప్రభుత్వం బుట్టదాఖలు చేయకుండ విశ్వవిద్యాలయములు కనిపెట్టి వుండవలయును".

పరకీయాంశములు

జాతీయవిద్యా విధానములోని ముఖ్యాంశములను జయకరుగారీ విధముగా వివరించిరి. "దేశీయులందరికీ తమ జీవన సరణికి వినియోగపడగల రీతిని, వారి మనోవికాసము పరిపూర్ణము కాగలిగిన రీతిని పరకీయాంశములుండవలెను. దేశీయులలో పరస్పర సహకారమును పెంపొందించి పౌరస్వత్వబాధ్యతలను వారికి తెలియజేయవలెను. యుద్ధానంతర మేర్పడగల రాజ్యాంగప్రణాళికలో వ్యవహరించగల సామర్థ్యము గలుగునట్లు శిక్షణ గఱపవలెను. అఖండ భారతప్రబోధం నిరంతరం జరుగవలెను. శాంతిమయ జీవనప్రాధాన్యమును ప్రబోధించవలెను."

భారతీయ విజ్ఞానాధ్యయన విభాగం

విశ్వవిద్యాలయ అధ్యయనవిభాగాలలో తప్పనిసరిగా భారతీయవిజ్ఞానం ఒకటిగా వుండవలెనని ఉపదేశిస్తూ జయకరుగారు ఇలా ప్రసంగించారు: దేశంలో ఒకరినొకరు సక్కగా అర్థంజేసుకోగలిగి వుండవలెను. మొదట దండువెడలివచ్చి ముస్లిములు పిదప దేశంలో అంతర్భాగమైపోయిరి. వైజ్ఞానికంగా హిందువులు ముస్లిములు అతిసన్నిహితులైపోయిన ఘట్టము లెన్నియో చరిత్రలో గలవు.

అందుచేత దేశంలోని ఒకప్రాంతీయుడు మరొక ప్రాంతంలోని స్థితిగతులను తెలుసుకొనగలిగివుండవలెను.

వేవెలుకు పూర్తి స్వాతంత్ర్యం వుండవలెను

లండను, నవంబరు 26:—

"ఒకమనిషికి ఒకపనిని వప్పజెప్పినపుడు అతని ఇష్టం వచ్చినట్లు వదిలెయ్యాలి గాని వెనకనుంచి స్వారస్యపు త్రాళ్లులాగుతూ కూర్చోరాదు" అని సర్ ఫ్రెడరిక్ వైట్‌గారు వేవెల్ నియామకాన్ని, ఋణ సమస్య స్వయంగాచూచి పరిష్కరిస్తున్న యత్నాలను గూర్చి బి. బి. సి. లో మాట్లాడుతూ చెప్పారు.

ఒడెస్సా ఖాళీ చేయబడుచున్నది

జోబినువైపుకు సోవియటు పురోగమనం

మాస్కో, నవంబరు 26:—

ఒడెస్సానుంచిన్నీ బెస్సరాబియా నుంచిన్ని అచటకువచ్చి ఇటీవల కాపురమేర్పరచుకొన్న రుమేనియనులు ఆప్రాంతాలను అతివేగంగా ఖాళీచేసిపోతున్నారు. ఒడెస్సాలోని రుమేనియనులు బుఖారెస్టుకు పారిపోతూఉంటే, బుఖారెస్టులోని రుమేనియనులు స్విజర్లాండుకు పారిపోతున్నారు. అని రష్యనుపత్రికలు ప్రకటించాయి.

గోమెలు ఆక్రమణ వివరాలు

రష్యామధ్యలో వైటురష్యాలోని గోమెలునగరం రష్యనుల వశమైనది. ఈ నగరాన్ని ఖాళీచేసితిమని జర్మనులు గూడా అంగీకరించారు. గోమెలు ఇంకా పదమరగా రష్యను సేనలు పోతూ ఉన్నాయి. గోమెలుకు పదమరగ 30 మైళ్లవరకు ఉన్న ప్రాంతం రష్యనుల వశమైంది. బెకిసీపా అనే ఉపనది నీపరునదిలో కలిసే సంగమస్థానానికి ఇంకా 20 మైళ్ల పదమరగా ఉన్న ప్రాంతానికి రష్యను లిప్పుడు చేరారు. ఈ నదీ సంగమస్థానానికి సైరుతిగాకూడా రష్యనుసేన మోజీరాకు 20 మైళ్ళ దూరంలో ఉంది. రష్యాలో ఉత్తరానఉన్న లెనిన్‌గ్రాదు నుంచి దక్షిణాన ఉన్న ఒడెస్సావరకు పోయే పెద్దరైలుమార్గంమీద మోజీరు అనే రైలుజంక్షను ఉంది.

గోమెలుకు ఉత్తరంగా కూడా రష్యనులు హఠాత్తుగా విజృంభించారు.

గోమెలుకు ఉత్తరంగా మొగిలేవుఉంది. లెనిన్‌గ్రాదు - ఒడెస్సా రైలుమార్గం మీద జ్లోచిను అనే రైలుజంక్షను ఉంది. జ్లోచిను పట్టణం మీదకు రష్యనులు దండెత్తుతున్నారు. మొగిలేవుకు జ్లోచినుకు మధ్య నున్న ఒక ప్రదేశానికి రష్యను సేన చేరింది. డోనుక్ అనే పట్టణమును ముందుగా పట్టుకొనుటకు రష్యనులు పోతున్నారు.

గోమెలు-మొగిలేవు రస్తాయున్నూ, ప్రోపోయిస్కునుంచి రోగచెవుకుపోయే రస్తాయున్నూ డోనుక్ వద్ద కలుస్తున్నాయి. ప్రోపోయిస్కును రష్యనులు వశపరచుకొనియింకా పశ్చిమంగా ముందుకు పోతున్నారు. గోమెలు-మొగిలేవు రస్తాకు అడ్డంగా ముందుకుపోయి, సోజ్ నదిని రష్యనుసేన లిచటరహస్యంగా ఒకరాత్రిచిన్న పడవలమీద దాటివెళ్లాయి. జర్మనుసేనలను ఆకస్మికంగా వెనకనుంచి ముట్టడించారు. వెంటనే అచటనున్న జర్మనుసేన యావత్తు ఆయుధాలు క్రిందపెట్టి రష్యనులకు లొంగిపోయింది.

(2) పేజి చూడుడు

అఖండ భారత ఆదర్శము

విద్యార్థులలో వ్యాపింపచేయవలెను

జాతీయవిద్యావిధానము: డా॥ జయకరు ప్రసంగం

పాట్నా, నవంబరు 26:—

విద్యార్థులలో అఖండభారత ఆదర్శాన్ని వ్యాపింపజేయుటయే జాతీయ విద్యావిధానానికి మూలసూత్రంగ యుండవలెననియు, భారతీయవిజ్ఞానం విశ్వవిద్యాలయ అధ్యయన విభాగంలో ప్రధానంగ వుండవలెనని నేటిదినం పాట్నా విశ్వవిద్యాలయ పట్టప్రదానసభలో స్నాతకోపన్యాస మొసగుచు డాక్టరు జయకరుగారు ప్రకటించిరి.

పరకీయాంశములు

జాతీయవిద్యా విధానములోని ముఖ్యాంశములను జయకరుగారీ విధముగా వివరించిరి. "దేశీయులందరికీ తమ జీవన సరణికి వినియోగపడగల రీతిని, వారి మనోవికాసము పరిపూర్ణము కాగలిగిన రీతిని పరకీయాంశములుండవలెను. దేశీయులలో పరస్పర సహకారమును పెంపొందించి పౌరస్వత్వబాధ్యతలను వారికి తెలియజేయవలెను. యుద్ధానంతర మేర్పడగల రాజ్యాంగప్రణాళికలో వ్యవహరించగల సామర్థ్యము గలుగునట్లు శిక్షణ గఱపవలెను. అఖండ భారతప్రబోధం నిరంతరం జరుగవలెను. శాంతిమయ జీవనప్రాధాన్యమును ప్రబోధించవలెను."

భారతీయ విజ్ఞానాధ్యయన విభాగం

విశ్వవిద్యాలయ అధ్యయనవిభాగాలలో తప్పనిసరిగా భారతీయవిజ్ఞానం ఒకటిగా వుండవలెనని ఉపదేశిస్తూ జయకరుగారు ఇలా ప్రసంగించారు: దేశంలో ఒకరినొకరు సక్కగా అర్థంజేసుకోగలిగి వుండవలెను. మొదట దండువెడలివచ్చి ముస్లిములు పిదప దేశంలో అంతర్భాగమైపోయిరి. వైజ్ఞానికంగా హిందువులు ముస్లిములు అతిసన్నిహితులైపోయిన ఘట్టము లెన్నియో చరిత్రలో గలవు.

అందుచేత దేశంలోని ఒకప్రాంతీయుడు మరొక ప్రాంతంలోని స్థితిగతులను తెలుసుకొనగలిగివుండవలెను.

అమ్మకము

ఆయిల్ యెక్సు పెల్లర్లు, రైస్‌మిల్లర్ స్క్రీములు, కత్తులు (Knives), బ్లేడులు వగైరా అన్నిరకాల ఆసక్తి విడిభాగములకు మాకు వ్రాసి తెలిసికొనుడు.
హిందూస్థాన్ ట్రేడింగ్ కంపెనీ,
34, రబ్బానిరోడ్డు, లాహోరు.

అమెరికన్ హోమియోపతి
మంగులు. నమ్మకమైనవి. పరమైన గరలకు దొరకును.
చంద్రా అండ్ కో, కాకినాడ.

ప్రకటనలు

విశాఖపట్నంజిల్లా. పార్వతీపురం గ్రామ కాపురస్తులమైన, మా కంపెనీలో సెం. 14466 గల పట్టాదారు లున్నూ అయిన రామవరపు అప్పారావుగారు- తమ కొనగబడినపట్టా పోయినదనియూ, డూప్లికేట్ పట్టాను యివ్వవలసిన దనియూ, కోరియుండిరి. కాబట్టి- యీ తేదీ లగాయతు ఒక నెలదినముల లోగా, ఈ పట్టాపై ఎవరికైనా ఆక్షేపణ లున్నయెడల మాకు తెలుపగోరదము. లేనియెడల, వారికి డూప్లికేట్ పట్టా జారీ చేయబడును.

బందరు, 28-11-43. } ధూర్జటిసుబ్రహ్మణ్యం, యాక్టుయరీ
ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం తాలూకా తాడేపల్లిగూడెం సబుడిస్ట్రిక్టులో చేరిన అనంతపల్లి గ్రామం తాలూకు గవర్నమెంటు క్విట్‌రెంటు యీనాంపల్లం రివిజన్ సర్వే నెం. 710/1 లు యు 5-38 సెంట్లు భూమిన్ని నాకు హక్కుగల భూమి అయియున్నది. సదరుభూమిలో తమకు యు 2-0 లు భూమియున్నట్లు కల్పించుచు పైడిమర్రి కనకమ్మ, గరికిపాటి విశ్వేశ్వర పానకాలశాస్త్రిగార్లు దానిని అమ్మ ప్రయత్నించుచున్నారు. కాని వారికి సదరు భూమియందు ఏమియు హక్కుభుక్తులు లేవనియూ, అట్లు క్రయమును పొందేవారు నష్టపోయిరనియూ, సదరుక్రయం నాహక్కుభుక్తులను భంగించనేరదనియూ యిందు మూలముగా అందరకు తెలియజేయడమైనది.
దూర్వాసుల అచ్చన్నవ్రాలు,
రాజమండ్రి, 25-11-43.

చెన్నరాజధాని 1943 సం॥రపు ఎరువులవ్యాపారస్తులకు లైసెన్సు పొందు ఉత్తరువు

పై ఉత్తరవు 1-12-43 నుండి అమలుకు రాబడును. అన్నివిధములైన పిండి ఎరువులు, ఉష్ణ ఎరువులు, ఇతర విధములకలపడిపు ఎరువులు అమ్ము వ్యాపారస్థులందరు పై తారీకు లోపల లైసెన్సు పొందవలయును. అట్లు లైసెన్సు పొందనివారు డి ఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు క్రింద శిక్షకు పాత్రులగుదురు.

వర్తకులు వారివారి జిల్లాలకు ఎదురుగా కనుపరచిన వ్యవసాయ డిప్యూటి డైరెక్టరు గారికి దరఖాస్తు పెట్టుకొనవలయును.

డిప్యూటి డైరెక్టరు, గుంటూరు వారికి, విశాఖపట్టణము, తూర్పు గోదావరి, పడమటి గోదావరి, కృష్ణ, గుంటూరు, కర్నూలు, బళ్లారి, నెల్లూరుజిల్లాలలోనివారు

డిప్యూటి డైరెక్టరు, చిత్తూరు వారికి, చిత్తూరు, అనంతపురము, కడప, ఉత్తరఆర్కాడు, దక్షిణఆర్కాడు, సేలం, చెంగల్‌పట్టు, మదరాసు జిల్లాలలోనివారు

డిప్యూటి డైరెక్టరు, కోయంబత్తూరు వారికి, మలబారు, దక్షిణకనరా, నీలగిరి, కోయంబత్తూరు, తంజావూరు, తిరుచునాపల్లి, మధుర, రామనాథపురం, తిరునల్వేలిజిల్లాలలోని వారు.

దరఖాస్తులో యివ్వవలసిన విషయములు

1. దరఖాస్తుదారుని పేరు, విలాసము.
2. దరఖాస్తుదారుని వ్యాపారస్థలము.
3. దరఖాస్తుదారుడు ఎప్పటినుండి ఎరువులలో వ్యాపారము చేయుచున్నాడు?
4. గడచిన రండు సంవత్సరములలో ఎంత ఎరువులు అమ్మబడినది (టన్నులలో).

1941 .....
1942 .....

ఈ గోలు ఈ క్రింద కనుబరచిన ప్రదేశములలోని నిలువ ఎరువుల మొత్తములు నాస్వాధీనములో నున్నవి.
నిలువయుంచిన స్థానము; మొత్తము (టన్నులు)
చెన్నరాజధాని 1943-వ సంవత్సరపు ఎరువుల వ్యాపారస్థుల లైసెన్సు అర్జరు షెడ్యూలులోని గండవధారయునందుండు షరతులు బాగుగా చదువుకొని, వాటి ప్రకారము నడచుకొనుటకు సిద్ధపడుచున్నాను.
దరఖాస్తుదారుని సంతకము.

గంటలపంచాంగం

స్వభాను వర్ష మార్గశీర్ష శు॥ ప్రథమ
1943 నం॥ నవంబరు 28 ఆదివారం
ఆ॥ ప్ర రా 9-12 అనూ ఉ 7-55 వర్జ్యం
మ 1-23 ల 2-57 శు.
శు॥ ద్వితీయ నవంబరు 29 సోమవారం
సో॥ ద్వి రా 7-46 జ్యేష్ఠ ఉ 7-20 మూల
తె 6 32 వర్జ్యం మ 3-9 ల 4 42 శు.



ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ కార్తిక బ॥ అమా॥
శనివారము

తప్పత్రోవ

ఆహారసమస్యపై సిటీవల స్టేటు కాన్సిలునందు చర్చ జరిగినపుడు, ప్రభుత్వ సభ్యుడు సమాధానమొసగుచు, గ్రిగరీ కమిటీ సూచించిన "ప్రాతిపదిక" విధానము కొనసాగింపవలసియుంటి మని వెల్లడించెను. ఆహార ధాన్యములకు ధరల కంట్రోలును, రేషనింగును ఆ విధానమునందు ప్రధానాంశములు. వీని పురస్కరించుకొనియే భారత ప్రభుత్వమువారు ప్రతి పట్టణము నందును రేషనింగు నేర్పరుపవలెనని దెలుపుచుండిరి. మదరాసు గవర్నరు గూడ మొన్న మధురయందు పన్యసించుచు, ఈ రాష్ట్రము నందు పురపాలకసంఘము గల ప్రతి పట్టణమునందును మూడు నెలలలోగా ఆహార ధాన్యములకు రేషనింగు నెలకొల్పబడునని వెల్లడించిరి. కేంద్రప్రభుత్వమునుండి వచ్చిన తాఖీదు ననుసరించియే మదరాసు ప్రభుత్వమువారీ నిశ్చయమునకు వచ్చియుందురు.

రేషనింగుపద్ధతి వలన ఒక్కమారుగ పరిస్థితు లన్నియు మారిపోయి, ప్రతి పౌరునికిని కావలసిన ఆహార పదార్థములు లభించుచో, నా విధానము ననుసరించుట కెవరికి ఆక్షేపణ యుండరాదు. కాని గ్రిగరీసంఘమువారు గాని, భారత ప్రభుత్వమువారుగాని అట్టిది సాధ్యమని చెప్పుటలేదు. రేషనింగుపద్ధతి, పన్న సరకును అందరకును సరిసమముగ పంచిపెట్టుటకు మాత్రమే ఉపకరించును. అంతియగాని ప్రతి వ్యక్తికిని కావలసిన ఆహారమును సేకరించుటకు కాదు. రేషనింగు పద్ధతి వలన ఆహారసమస్యను పరిష్కరించుచుంటి మని నుడువుట కంటె సత్యదూర మగు విషయము కానబడదు. భారతదేశమున కలతనునుగలపి ఆహారధాన్యముల లోటు మూటికి 4, 5 వంతులకంటె ఎక్కువ యుండదని మదరాసు గవర్నరుగారు దెలిపియుండిరి. ఈ యంచనాలు యెంత ఆధారరహితము లైనవో, ఇటీవల అధికారులు ప్రకటించిన లెక్కలవలననే వెల్లడియైనది. అసలు సాధారణముగనే ఈ దేశము నందలి పంట ఇచటి ప్రజలకు చాలదు. గత వత్సర మా సాగు గూడ నూటికి 5 వంతులు తగ్గినది. దైవిక కారణములచే మరి యైదు వంతుల పంట చెడిపోయినది. ఇట్టి లోటులను అధికారవర్గమువారు రేషనింగు పద్ధతివలన నెటుల తొలగింపగలరు? పట్టణములయందలి ప్రజలు నోరుగలవారు. అచట నెట్టి సంఘటనలు జరిగినను ప్రపంచపు దృష్టియందు బడును. కలకత్తా నగరవీధులలోవలెనే, బెంగాలు జిల్లాలలోని మారు మూలగ్రామములలో గూడ పలువురు మరణించుచున్నారు. కాని అవి కలకత్తామరణములవలె ప్రపంచము నంత గగ్గోలు పరచినవా? ప్రభుత్వమువారిపుడు పట్టణములలో రేషనింగు నేర్పరచి నచటి ప్రజలకు తిండి హామీ చేసిన మెడల, ఆహార ధాన్యములకు మెద్దడి గల పట్నములలో గగ్గోలు పెట్టగను. కాని పల్లెటూళ్లలోని ప్రజల కష్టముల మాట ఏమి? అదిగాక, ఈ రాష్ట్రమునను, ఇతర పాంతములలోనూ గూడ, ఏవో కొన్ని పెద్దపట్టణములు దప్ప, పురపాలకసంఘములు గల పట్టణములన్నిటి చుట్టును వ్యవసాయిక భూములే ఆవరించి యున్నవి. ఆ పట్నములలో చాలమంది స్వయముగ వ్యవసాయకులై యుందురు. స్వంత పంటలు గలవారి కందరకును గూడ 'రేషనింగు' అమలు జరుపబడునా? పంటనాన్యములు సమృద్ధిగ నుండు చోట్ల ప్రదేశములలో, ప్రజలు కావలసిన ధాన్యమును కొనకుండ జేయు టెట్లు? ఇట్టి స్థితిలో నచట రేషనింగు నమలు జరుపుచుంటి మనుట కేవల మలంకారప్రాయమగాదా!

"పంటలు సమృద్ధిగగల తాలూకాలనియు, లోటు తాలూకాలనియు భేద ముండ" దని గవర్నరుగారి సందర్భమున నుడివియుండిరి. దాని యర్థ మేమి? సమృద్ధిప్రాంతములలోను లోటు ప్రదేశములలోను గూడ వ్యవసాయకులనుంచి పంట ధాన్యములను నిర్బంధముగ సైనను తీసుకొని, రేషనింగు ప్రకారము వారికి లభించు దానినే రైతులకు పడచిపెట్టెద రని అర్థమా? అట్లగుచో, నీపద్ధతివలన గలుగు ప్రయోజనము కంటె ప్రజలయం దధికమగు అలజడి వ్యాపించుట నిశ్చయము. ఈ దేశమున ఆహారధాన్యముల సమస్యను పరిష్కరించుట కు జముగ ఒక్కటే మార్గము. అది సాగును హెచ్చింప చేయుట. ఈ దేశమున సింకను కోట్ల కొలదీ మురములు సాగు యోగ్య మగు బంజరు భూములు గలవు. కనుక అధికారులు నిజముగ ప్రయత్నించుచో సాగును హెచ్చించుటకు ఆటంకముండదు. ప్రస్తుత యుద్ధ పరిస్థితులయందే గాక సంగ్రామానంతరము చాలవత్సరములవరకు గూడ ప్రపంచమం దన్ని దేశములును ఆహారధాన్యములకు కటకట బడవలసియుండు నని గవర్నరుగారే అంగీకరించియుండిరి. అట్టి స్థితిలో తాత్కాలిక మగు రేషనింగువంటి తప్పత్రోవల పరుగు లెత్తుటకంటె- ఆహార ధాన్యముల సాగును, పంటను అధిగ మొనర్చి దేశమును శాశ్వతముగ స్వయంసమృద్ధముగ నొనర్చుట అధికారుల కర్తవ్యము గాదా? ఇందుకు కేంద్రప్రభుత్వమును, రాష్ట్రీయ ప్రభుత్వములును ఎంతవరకు ప్రయత్నించినవి? ఎట్టి ఫలితములు సాధించినవి? దేశమునకు ప్రాణాధారమగు నీ ఆహారధాన్యముల పంటల అభివృద్ధిని గురించి శ్రద్ధ వహించుటకు ప్రత్యేకముగ నొక శాఖ నేర్పరుపవలెనని చాలకాలముగ ప్రజలుకోరుచుండిరి. ఇప్పటికైన మదరాసు ప్రభుత్వమట్టి శాఖ నేర్పరచెనా?

ఖైదీలకు మజ్జిగలేదు

మదరాసు, నవంబరు 27:—
మదరాసు ప్రభుత్వంవారు జెయిళ్లలోనున్న ఖైదీలకు మజ్జిగ యిచ్చుట యికముందు మానివేయ నిశ్చయించిరని యూహిగ తెలియుచున్నది. ఈ సౌకర్యమును కాంగ్రెసు మంత్రివర్గమువారు కలగజేసిరి. పాలు సప్లయి తక్కువయినందునను, మజ్జిగలో అట్టి ఆహారపు విలువ లేదనియు కారణము తెలుపబడెను.

ఇటలీయుద్ధం

పెస్కారా నదిని బ్రిటిషుసేన సమీపిస్తోంది

కాసిలాడిసాంగ్రో త్వరలో బ్రిటిషువశం కాగలదు

ఆల్జీర్సు, నవంబరు 26:—
వరదనీటితో పొంగి ప్రవహిస్తున్న సాంగ్రోనదిని ఇంకా బ్రిటిషుసైన్యం దాటి ఎక్కువ సేనలను ఆవలియొడ్డుకుచేర్చి అక్కడ ఆక్రమించిన శేషస్థలములను బలపరచుకొనుచున్నది. జర్మనువిమానాలు వచ్చి విపరీతంగా విమానదాడులను సాగిస్తూ వున్నప్పటికీ లక్ష్యంచేయకుండా సాంగ్రోనదిమీద కొత్త తెప్పలంటెనలను నిర్మించి బ్రిటిషు సేన అపారంగా నదిని దాటిపోతున్నది. సాంగ్రో నదియైనపిమ్మట బ్రిటిషుసేన పెస్కారా అనే మరొకనదిని దాటవలసియున్నది. పెస్కారానదిపై పుకు బ్రిటిషుసేన నడకగాగిస్తోంది. పెస్కారాకు దక్షిణంగావున్న బ్రిటీ అనేగ్రామంలో జర్మనుసేన బలమైన స్థావర మేర్పరచుకొనియున్నది. బ్రిటీకి 18 మైళ్లదూరంలో బ్రిటిషుసేన యిప్పుడున్నది.

ఈలోగా కాసిక్ డిసాంగ్రో అనేగ్రామాన్ని బ్రిటిషువారు ఆక్రమించవలసియున్నది. చాలా త్వరలోనే ఇది బ్రిటిషుసేన వశం కాగలదు. ఇంతకుపూర్వం దానికి సమీప్య పడమరగా ఉన్న ఆల్ఫెడీనా అనే గ్రామాన్ని బ్రిటిషు ఆక్రమించింది. కనక (1) ఆల్ఫెడీనా (2) కాసిక్ డిసాంగ్రో అనేటటువంటి యీ రెండుఊళ్లున్ను బ్రిటిషు వశమైనందువల్ల సాంగ్రోనదీతీర ప్రాంతంలో జర్మను దుర్గశ్రేణి పూర్తిగా భేదింపబడినట్లే భావించాలి కనుక, కాసినో నగరాన్ని యుత్రసేనలు ముట్టడించుటకు మరింత అవకాశం సులభంగా ఏర్పడుతుంది.

సాంగ్రోనదికి అడ్డంగా 7½ చదరపు మైళ్ళప్రదేశం స్థిరంగా బ్రిటిషుసేన వశంలోనుంది.

అమెరికను పంచమసైన్యం తాలూకు యుద్ధరంగంలో నిన్న 15 నిముషముల జర్మనుసైనిక మకాములమీద అమెరికనులు పిరంగులను కాల్చారు. గాలివానలు ఇక్కడ యేమీ తగ్గలేదు.

అమెరికనుల 45 దివిజను అనే కొత్త అమెరికను సేన ఇటలీకి వచ్చిచేరినదని ఆల్జీర్సు రేడియో ప్రకటించెను.

లెబనాన్‌లో కాట్రూచాతుర్యం

ఒక అరబ్బీపత్రికలోని కథనం

జెరుసలెం, నవంబరు 26:—
లెబనాన్‌లో జాయకుల విడుదల అనంతరం ఒక విషమపరిస్థితి ఏర్పడగా, దానిని జనరల్ కాట్రూ తప్పించిన విధమును అరబ్బీపత్రిక 'పాలస్తీనా'లో వివరించింది.

వేరపడి ప్రవర్తించిన ఫ్రెంచిరాజ్య ప్రతినిధి హెల్లెలువలె వ్యవహార నిర్వహణ చేయవలెనని ఫ్రెంచి మిలిటరీ వర్గాలలోని పనుముఖులు కొందరు పట్టుపట్టి వున్నారని తెలిసికొని, ముందుగా జాగ్రత్తపడి లెబనాన్ అధ్యక్షుడు, మిత్రమండలి ప్రభుత్వభవనంలోచేరి దాని చుట్టూతా తమ సైనిక బృందములను పకడ్‌బందీ గస్తీలో వుంచినాడట.

డిశంబరులో పార్లమెంటుసమావేశం

ఇంతలో జనరల్ కాట్రూ ఆల్జీర్సుకు తంతివార్తనంపి సామరస్య మార్గానికి విఘాతకసంఘం అనుమతిబడసి సమస్యపరిష్కారానికి త్రోవచూపించగా, ప్రమాదం తప్పిందట.

డిశంబరు అరంభంలో లెబనాన్ పార్లమెంటు సమావేశం కాగలదని నేడు అధికారరీత్యా ప్రకటించారు.

క్రిస్మస్‌లోగా జర్మనీ పతనం

నెనెటర్ జేనీ జోస్యం

వాషింగ్టను, నవంబరు 25:—
జర్మను సైనికోద్యోగ ప్రముఖులు కొందరు యుద్ధ విరామం కోసమని సంప్రదింపప్రయత్నములు చేయడానికి తంటాలు పడుతున్నారనీ తద్వారా జర్మను నగరములు సర్వనాశనం కాకుండా కాపాడుకో వలెనని వారి అభిమతమనీ, ఇలావుండగా ఏదో ఒకనాడు క్రిస్మస్‌లోగా జర్మను ప్రభుత్వపాలనం కూలి క్రింద పడగలదనీ అమెరికా మిలిటరీ వ్యవహార విచారణ సంఘసభ్యుడు సెనెటర్ జేనీ ప్రకటించాడు.

ఆగాఖాను వివాహ విచ్ఛేదమునకు అనుమతి

జూరిక్, నవంబరు 26:—
ఆగాఖాను గారికిని ఆయన రెండో భార్య ఆంద్రెస్ క్యారెథ్ అను నామెకును దాంపత్యవిచ్ఛేదమునకు జినీవాలో అనుమతి యొసగబడెను.

కాంగ్రెసునిధుల జప్తు

బొంబాయిప్రభుత్వ చర్యపై కేసు

బొంబాయి, నవంబరు 26:—
బేర్రాజ్ కంపెనీలో నుండిన రూ 72800 ముత్తము అఖిలభారత కాంగ్రెసు సంస్థయొక్క ఉపయోగమునకై ఉద్దేశింపబడిన సొమ్మని ప్రభుత్వమునకు బాగా తెలియవచ్చినందున అడబ్బును జప్తుచేయ నెంచినట్లు బొంబాయి ప్రభుత్వం క్రిమినల్ లా-సవరణ చట్టం క్రింద గత జనవరిలో పైకంపెనీకి జారీచేసిన ఉత్తరువు న్యాయసమ్మతం కాదని యీ వాళ్ళ బొంబాయి స్మాలుకాజ్ కోర్టు చీఫ్ జడ్జి మార్కు ఎస్. నరోన్హగారి ఎదుట ఆక్షేపింపబడెను.

అక్రమసంఘ ఉపయోగానికి ఉద్దేశింపబడ్డ ద్రవ్యమును జప్తుచేయటానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉన్నదాయనియు, యావిషయమై కోర్టులో విచారణ జరుగవలసియనియు ప్రశ్నలు కోర్టువారి యెదుట యిష్యూలుగా పెట్టబడెను.

బేర్రాజ్ కంపెనీ, హిందూస్థాన్ షుగర్ మిల్సు, శ్రీ థీజ్ మిషన్ జాతీయ, మరియొక కాంగ్రెసు ప్రాథమిక సభ్యుడు ఆగనము జప్తు చేయవద్దని దరఖాస్తులు దాఖలుచేసిరి.

పిటిషనర్ల తరపున న్యాయవాదిగా హాజరైన శ్రీ కే. ఎం. మున్షీ గారు ఆడబ్బు భారతీయ కాంగ్రెసుకు చెందిన సొమ్మనియు, ఆసంస్థను ప్రభుత్వం అక్రమ సంఘంగా ప్రకటించియుండలేదనియు, ఆసంస్థ ఏజెంటుమాత్రమే యగు ఏ. ఐ. సి. సి. కి ఆ డబ్బు చెందినది కాదనిరి. అదిగాక యీ ద్రవ్యమును ఏ. ఐ. సి. సి. పైకంపెనీలో డిపాజిటు చేసినపుడు ఆసంఘము అక్రమ సంఘముగా ప్రకటింపబడియుండలేదు. కనుమీ కారణాలు ఉంటేనే జప్తు ఉత్తరువు చేయుట న్యాయమగును.

ఆ ద్రవ్యమును యీ అక్రమసంఘము వాడుకొన్నట్లు గాని అలా ఉపయోగింపబడుటకు ఉద్దేశింపబడినట్లు గాని ప్రభుత్వం తప్పక ఋజువుపరచాలని మున్షీ గారు వాదించిరి.

అడ్వకేటు జెనరలు వాదము

అడ్వకేటు జనరలు శ్రీ యస్. పి. ఇంజనీరు ప్రిలిమినరీ ఆక్షేపణ తెలుపుతూ పిటిషనర్లు దరఖాస్తు దాఖలు చేయుటకు గాను కేసులో బాధితులు కారనియూ యీ చర్యతీసుకోటానికి వారికేలాటి కారణము లేదనియూ ఆ ద్రవ్యం ఏ. ఐ. సి. సికి సంబంధించినది కాదని నిర్ధారణ ఏమీలేదనియూ చెప్పిరి. ఆ పైకమును అక్రమసంఘం వాడుకొన్నదిగాని అందుకై ఉద్దేశింపబడినది కాని కాదని పిటిషనర్ల న్యాయవాది తెలిపెను. అవిషయమై ఇచ్చవచ్చినరీతిని అనుగొనుటకు ప్రభుత్వమునకు అధికారం కలదని చెప్పిరి.

వాదనలు పూర్తికాకుండగనే కోర్టు యీ వాటికి ముగిసెను.

రష్యాయుద్ధం

(1-వ పేజి తరువాయి)

గోమెలు ప్రాంతంలో చిక్కుపడిన జర్మనుసేన

గోమెలు ప్రాంతం రష్యనులపశమైనందువల్ల అచట నున్న జర్మనుసేన ఎటు పారిపోవుటకున్నూ త్రోవలేక చిక్కుపడి యున్నది. రమారమి 20 దివిజనుల జర్మనుసేన అక్కడ బంధింపబడింది. ఉత్తరంగా రష్యను సేనలున్నాయి. దక్షిణంగా రష్యను సేనలున్నాయి. ఈ రెండు రష్యను సేనలకు మధ్య 50 మైళ్ల వెడల్పుగల ప్రాంతంమాత్రం మిగిలి ఉంది. గోమెలు ప్రాంతంనుంచి జర్మనులు తప్పించుకొని యీ సందునుండా పడి పరిగా ఉన్న జ్లోబినకు పారిపోవచ్చును. గోమెలునుంచి జ్లోబినకు రైలుమార్గంవుంది. కాని ఈప్రాంతం అంతా రష్యనుపిరంగుల బారులోనే వుంది. ఈ ప్రాంతంలో రష్యను గెరిల్లాయోధులు జర్మనులను పారిపోనీయకుండా చాలా చిక్కులుపెట్టి నిరోధిస్తున్నారు. పారిపోతున్న జర్మనులను రష్యనులు వెంటాడి తరుముతున్నారు.

గోమెలుకు వాయవ్యంగాయున్న చోరూయిస్కు ప్రాంతంలోనే జర్మనులు అతివేగంగా పారిపోతున్నారు. అక్కడనే రష్యను మోటారుసైనికదళం జర్మనులను వెంటాడి తరుముతోంది. ఈ విధంగా జర్మనులు శీతకాలంలో స్థిరంగా మకాము చేయడానికి యిచ్చట ఏర్పరచుకొన్న చుర్గ్రశ్రేణిని పూర్తిగా రష్యనులు భేదించారు. ప్రోపోయిస్కు బద్ధ జర్మనులు తమ పిరంగులనన్నింటిని నేల సొరంగములలో స్థాపించారు. ఈ విధంగా భూగర్భంలో ఒక చిన్న పట్టణమును జర్మనులు నిర్మించారు. గోమెలుకు ఉత్తరంగా పోయే రష్యను సేనలవెంట రష్యను డైవులాబరు విమానాలు జర్మనుసేనలపై తీవ్రంగా బాంబులు వేసి జర్మనుసేనలను సంహరిస్తున్నాయి.

క్రిమియావద్దకు జర్మనునౌకల ముఠాలు రాత్రిపుట్లు చీకటి మరుగున రావలేనని ప్రయత్నిస్తున్నాయి. రష్యను జలాంతర్గాములు యీ జర్మనునౌకలను వెంటాడుతున్నవి.

ఆంధ్ర మెడికల్ మహాసభ

గుంటూరులో సమావేశము

గుంటూరు, నవంబరు 27:—
ఆంధ్రమెడికలు మహాసభ చేటిఉదయము పతాకా వందనోత్సవముతో ప్రారంభమయ్యెను. రాజమండ్రివారగు డా॥ పి. ఆర్. నరుమూర్తిగారు పతాకా వందనోత్సవము జరుపుచు వైద్యులందరు ఒకపతాకక్రిందనుండుకునడుచ పలెననియు, మానవుల కష్టనివృత్తికిని, సుఖజీవనమునకు తోడ్పడవలెనని చెప్పిరి.

లక్కరాజు సుబ్బారావుగారు

డా॥ పండాలేగారు రాకపోవుటచేత ఆంధ్ర విశ్వవిద్యాలయ తాత్కాలికోపకులపతిగా శ్రీ లక్కరాజు సుబ్బారావుగారు వైద్యప్రదర్శనమును ప్రారంభించుచు దేశీయ పరిశ్రమలను, దేశీయ మందులను ప్రోత్సహింపవలసిన ఆవశ్యకతను, వైద్యశాస్త్ర పరిశోధనావశ్యకతను, విదేశీయ మందులపోటీని ప్రతిఘటింపవలసిన ఆవశ్యకతను స్పష్టముచేసిరి. పంజాబునందువలె శస్త్ర చికిత్సా పరికరములను తయారుచేయు పరిశ్రమను ఆంధ్రదేశములో నెలకొల్పవలెనని ఆయన చెప్పెను.

డా॥ జి. వి. హెచ్. రావుగారు
(మహాసభ కార్యదర్శి)

మహాసభ బహిరంగ సమావేశము ఆంధ్రక్రైస్తవ కళాశాల హాలులో జరిగెను. మేజర్ జాయుడు (హైదరాబాదు) మేజర్ షెప్పర్డు (విశాఖపట్నం) డా॥ లక్ష్మీపతి (మద్రాసు) మున్నగు వైద్యులు 50 మందికి పైగా సభ నలంకరించియుండిరి. ఆహ్వాన సంఘాధ్యక్షుని ఉపన్యాసానంతరము డా॥ లక్ష్మణస్వామి మొదలియారుగారు సభను ప్రారంభించిరి. తరువాత డా॥ వీరయ్యచౌదరిగారు అధ్యక్షోపన్యాసము చదివిరి.

సందేశములు

సభ జయప్రదముగా జరుగుగాక యని కోరుచు డా॥ బి. సి. రాయ్, కె. యస్. రాయ్, యస్. సి. ఘటర్జీ, డా॥ రాజను, డా॥ యస్. యమ్. దేశాయి, టి. యస్. శెవర్జీ, ఎన్. పి. త్రిపతి, ఎస్. ఇ. నేను, మద్రాసు, పర్జను, జనరలు పబ్లిక్ హెల్తు డైరెక్టరు, సర్ సి. ఆర్. రెడ్డి, బి. రామచంద్రా రెడ్డి మున్నగు ప్రముఖులనేకులు భారతదేశమునందలి అన్ని ప్రాంతములనుండియూ సందేశములు పంపిరి. సభ జరుగుచున్నది.

కోల్ కమిషనరు నియామకం

ఇండియాప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 26:—
భారతదేశములో బొగ్గు సరఫరా, ఉత్పత్తులను చూచుటకు ప్రత్యేకముగా ఒక కమిషనరును నియమింప ఇండియా ప్రభుత్వమువారు నిశ్చయించిరని తెలియుచున్నది. బొగ్గు ఉత్పత్తి సరఫరాలకు సంబంధించిన విషయములను యుద్ధరవాణాశాఖ, లేబర్ డిపార్టుమెంటు మున్నగు శాఖలు చూచుచుండెను. వివిధశాఖల పనిని సమన్వయము చేయుటయు, ఉత్పత్తిని వృద్ధి చేయుటయు, కోల్ రేషనింగు స్కీము ననుసరించి నిర్ణయింపబడిన కోటాల ప్రకారము పంపకము చేయుటయు కోల్ కమిషనరు కర్తవ్యమై యుండును. (స్వ. వి.)

కలకత్తాలో చావులు

కలకత్తా, నవంబరు 26:—
కలకత్తా ఆసుపత్రులలో నిన్న 46 నిరపేదలను గోనులు చనిపోయారు. కొత్తగా 70 మంది చేరిరి. 80 మంది ఆసుపత్రులను వదిలివెళ్లిరి.

మదరాసు, నవంబరు 27:—
చంగల్పటుజిల్లాలో వరదలకు చెడిపోయిన 108 పి. డబ్ల్యు. డి. చెరువులలో 30 పూర్తిగ మరమ్మతు చేయబడినవి. మరి యేడు పూర్తికానున్నవి.

స్థానిక వార్తలు

మదరాసు యూనివర్సిటీలో ఉపన్యాసం

మదరాసు, నవంబరు 27:—
శ్రీ పి. సాంబమూర్తిగారు యీ నెల 29, 30 తేదీలలో సాయంత్రం 5 గం॥ యూనివర్సిటీ భవనం నెం 21 గదిలో సంగీతంగూర్చి ఉపన్యాసాలిస్తారు.

మదరాసు కలెక్టరు మార్పు

మదరాసు కలెక్టరుగనున్న టి. భాస్కరరావు నాయుడుగారు, గుంటూరు కలెక్టరుగా మార్పబడిరి. వారిస్థానే బి. వెబ్బు. డి. ఐ. పి. ఎస్. గారు, నెల్లూరునుండి మదరాసు కలెక్టరుగ మార్పబడిరి.

జె. పి. ఎల్. సినాయి, ఐ. సి. ఎస్. గారు, సెలవునుండి రాగానే నెల్లూరు కలెక్టరుగ నియమింపబడిరి.

కె. ఎల్. ఉనితనుగారు గుంటూరుజిల్లా కలెక్టరు మదరాసు కమర్షలు టాక్సెసు డిప్టీకమిషనరుగ నియమింపబడిరి.

ఈ మార్పులు డిశంబరు మొదటివారం నుండి అమలు జరుగును.

ఉద్యోగుల మార్పు

రా॥ సా॥ వి. హనుమంతరావుగారు, డిప్టీకలెక్టరు 2 నెలలు సెలవొసంగబడిరి.

ఎం. కృష్ణమొదల్యారు కడప కమర్షలు టాక్సు ఆఫీసరుగ నియమింపబడిరి. అక్కడున్న వి. సత్యనారాయణ నాయుడుగారు చిత్తూరు డిప్టీకలక్టరుగ బి. వల్లభాయగంగారి స్థానే నియమింపబడిరి. వారు బళ్లారిలో తమ పెర్మనెంటు ఉద్యోగానికి మార్పబడిరి.

జి. ఎతిరాజులునాయుడుగారు గుంటూరునుండి తూర్పుగోదావరి డిప్టీ కలెక్టరుగ మార్పబడిరి. అక్కడున్న యు. ఆనందుడుగారు గుంటూరు పెర్మనెంటు ఉద్యోగానికి మార్పబడిరి.

రెండు రేషనుకార్డులు తీసినవేరం

జంబులింగం (27) అను వతనిని రెండు రేషనుకార్డులు తీసుకున్నాడని పోలీసులు అరెస్టు చేశారు.

ఇండియన్ గ్లోబ్
ఇన్సూరెన్సుకంపెనీ లిమిటెడ్
(హెడ్డాఫీసు : బొంబాయి)
జీవితము, అగ్ని, నావిక, ప్రమాదం వగైరాల భీమా
ఆకర్షణీయమైన షరతులపై చీఫ్ ఏజన్సీలకు దరఖాస్తులు కోరబడుచున్నవి.
బ్రాంచి ఆఫీసు :
310/11, లింగిచెట్టివీధి, మద్రాసు.
బ్రాంచి సెక్రటరీ :
త్రికందాస్ షివ్‌జి.

మీ ఆదాయం
మా దైనిక ప్రీమియం పాలసీలను విక్రయించుచూ మీ ఆదాయమును సులభంగా ఎక్కువచేసుకొనవచ్చును. ఇప్పటికప్పుడే 30,000 లకు పైగా పాలసీలు అమ్ముడుపోయినవి.
వివరములకు వ్రాసి కనుగొనుడు.
పీపుల్సు ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
30, మూర్ స్ట్రీట్,
మద్రాసు.

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుడు
"విదలైన్ హెరాయిలు" (రిజిస్టర్డు)



వెంట్రుకలు యింతసేపటికి నరి, అమూలాగ్రంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా ప్రజలచే వాడబడి నిఘార్సుచేయబడినది. రంగువేయడం మాని వెయ్యండి. నేటినుంచే విదలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు రూపాయి పోస్టేజి ఉచితం.
ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, చైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. కె. సేతీ, 2, బందర్ వీధి, మద్రాసు. న్యూ స్ట్రీట్, తిరుపతి.

వెలవని గ్యారంటీరంగునూలు

యే నెంబరుకైనా మాకు వ్రాయుడు

ఏ. ఆర్. పి. సారథి,

రాంనాడ్ రోడ్డు - - - మధుర.

నోటీసు

మద్రాసు కార్పొరేషను

ఈ దినపత్రికలలో రెండు సంవత్సరములవరకు కూరగాయలు, ఆహార పదార్థములు పండించుకొనుటకు వాకు ది 1948 డిసెంబరు 6-వ తేదీన సాయంత్రం గం. 4 లకు మద్రాసు కార్పొరేషను ఇంజనీరుగారిచే రిప్పన్ బిల్డింగ్సునందు వేలంలో అమ్మబడును. వేలమరతులకు సంబంధించిన వివరములు పనివేళలలో మద్రాసు కార్పొరేషను ఇంజనీరుగారి నుండి తెల్సుకొనవచ్చును.

			కా॥	గ్రాం॥	చ॥	ఆ॥
. పీపుల్సుపార్కు	ఆర్., ఎస్. నెం. 1267/2	వేపేరి	0	4		500
. ఆడమ్సురోడ్డులోని పార్కు	ఆర్., ఎస్. నెం. 3174	ట్రిప్లికేన్	0	6		1424
. స్పర్టాంకు పార్కు	ఆర్. ఎస్. నెం. 465/6	ఎగ్మూరు	1	7		590
. నెహ్రూ పార్కు	ఆర్. ఎస్. నెం. 468/2	ఎగ్మూరు	0	4		1180
. క్రిసెంటు పార్కు	టి. ఎస్. నెం. 4937	త్యాగరాయనగర్	2	5		2261

రిప్పన్ బిల్డింగ్సు,
1948 నవంబరు 26.

ఓ. పుల్లారెడ్డి,
కమీషనరు.



నాణ్యమే యెప్పుడు గణింపదగినది

టోష్ టీ

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు — నెం. 61228 రు — రిజిస్టర్డు — నెం. 61228 రు

కమ్మల్ పైజు కమలం 1-కి రు. 1-2-0 చేసరిపైజు కమలం 1-కి రు. 0-14-0

కమ్మల్ పైజు రాయల్ స్టార్ వజ్రములు చేసరిపైజు

కమలం 1కి రు. 1 — కమలం 1కి అ॥ 12

రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లుబట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్హులు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.



DIAMOND T

మోటారు ట్రక్కులు

డైమండ్ T శ్రేణిమార్కుగల యీ మోటారుబండ్లు ముప్పది సంవత్సరాలకు పైగా, వర్తకులయొక్క ఆత్యాదరణను పొందగలుగుచున్నవి. అరవైకంటె హెచ్చుదేశాలలో, డైమండ్ T ట్రక్కులు నమ్మకానికి, పొడిమికి, అందమైన ఆకారానికి పేరుబడినవి. ప్రపంచంలో తిరిగి శాంతి నెలకొల్పబడినప్పుడు దివ్యమైన యీ ట్రక్కులు, యింతకంటె మంచివి తిరిగి లభించును.

అన్నిరకాలు...అన్నిసైజులు...1 మొదలు 20 టన్నులవరకు...
డీసెల్ అండ్ పెట్రోలుపరకు, ప్రత్యేక బస్సు మోడల్సు.

DIAMOND T MOTOR CAR CO. CHICAGO, ILLINOIS, U. S. A.

No. 596.

శిద్దరాంపురం ఫామిన్ ఆఫీసరు మరణము

డాక్టరుగారి అభిప్రాయము

(మా విలేఖరులవద్దనుండి)

పెనుకొండ, నవంబరు 24:— ఈ తాలూకా శిద్దరాంపురము ఫామిన్ రిలీఫ్ ఆఫీసరుగా నుండిన శ్రీ యం. యస్. రామకృష్ణన్ గారి శవము గ్రామం సమీపమున నున్న బావియందు తేలియుండగా వారు ఆత్మహత్య చేసుకొన్నారని వదంతులు పుట్టెను. చేతులు రెండునూ కట్టివేయబడియుండెననియు, శరీరముపై రెండుగాయములు ఉండెననియు తెలిసినందున పోలీసువారు శవమును బుక్కపట్టణము వైద్యశాలకు పరీక్షార్థమై పంపిరి.

డాక్టరుగారు శవపరీక్ష చేసి "శరీరమంతా పెడ్డస్థితిలో నున్నందున మా యభిప్రాయము యిచ్చుటకు సాధ్యముకాదు" అని తెలిపిరి. "హామీదు త్రిపోలీసువారు పైకేసును కర్యాప్తు చేయుచున్నారు.

రివాండులోనున్నవారి విడుదల

శిద్దరాంపురం ఫామిన్ కేంద్రమున ధాన్యపు కొట్టులో కొరతయేర్పడిన సందర్భమున 9 మందిని అనుమానముపై యీ నెల 7, 8 తేదీలనుండి ఈ యూరి సబ్ జైలులో నుంచుటకుండుం చియుండిరి. 15 దినములయితరువాత కూడా, వారిపై చార్జిషీటు తాళులు చేయవలసిన మున్నటిదినం కృష్ణమూర్తి, మరి 4 గురిని నిన్నటిదినం మిస్టరు వి॥ మే॥ గారు విడుదల చేసిరి. కిక్కిన యిద్దరు మాత్రము యింకను రిమాండులో నున్నారు.

రంగశాలల అవసరం

శ్రీ బళ్లారి రాఘవాచార్యుల వారి హితవు

బెజవాడ, నవంబరు 25:— త్రిలింగ మహావిద్యాలయంవారు జరుపుతున్న అమృతానంద జయంతి సందర్భమున శ్రీ నాట్యాచార్య బళ్లారి రాఘవాచారిగారిని యిచ్చటికి ఆహ్వానించారు.

నూతనంగా నిర్మింపబడిన ప్రాచ్యవిద్యాలయంవారి యాజమాన్యమున శ్రీ పల్లె విశ్వనాథశాస్త్రిగారి అధ్యక్షతను నిన్న సాయంత్రం ఒకసభ జరిగింది.

ఆ సభలో శ్రీ రాఘవాచార్యులుగారు మాట్లాడుతూ బెజవాడలో చక్కని రంగశాలయొకటి యుండవలెనని అట్టి కళామందిరములు ఎన్ని వెలిసినా అంతేగా ఆంధ్రవిద్యలు ఆంధ్రనాటకకళ అభివృద్ధికి రాగలవన్నారు.

శ్రీ॥ శ్రీ॥ ఎల్లాయిపన్నయ్యగారు

బరంపురం, నవంబరు 23:— హిందూస్థాన్ సేవాదళ కెప్టెన్ యున్నూ ఎల్లా కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంటును అయిన శ్రీ ఎల్లాయి పన్నయ్యగారు గత ఆగస్టు 1942 లో యుద్ధ వ్యతిరేక ప్రచారానాదములు గావించి ఎరెస్టుకాబడిరి. వారు యింతవరకు డిఫెన్సుగానే యీ సెంట్రల్ జైలులో వుండిరి. జబ్బుపడి చికిత్సకై బరంపురం హెడ్ క్వార్టర్సు అనుపత్రికి తీసుకురాబడి, అచ్చట స్వర్గస్థులైరి.

ధర్మవరంలో దేశభక్తుడు

ధర్మవరం, నవంబరు 24:— శ్రీ దేశభక్త కొండావెంకటప్పయ్యపంతులుగారు నిన్ననిచటికి విచ్చేసిరి. రాయలసీమకఱవు నివారణమునకై బొంబాయిలో పటేలరల ప్రోత్సాహ విరాళములలో కొంతభాగమా తాలూకా ఆహారకేంద్రములలో నుపయోగించుటను గూర్చి స్థానికప్రముఖులతో చర్చించుచున్నారు.

గ్రామకేంద్రాలలో వస్త్రదానము

ధర్మవరం, నవంబరు 24:— ప్రభుత్వమువారు ఈ ప్రాంతమున కఱవుప్రదేశములందలి జనులకు వస్త్రముల నిచ్చుటకై యేర్పఱచిన స్కీము ననుసరించి 4 దినములనుండి యీ తాలూకాలో కడుబీదలైనవారికి వస్త్రము లీయబడుచున్నవి. డిప్యూటీ కలెక్టరు తహశీల్దారు మున్నగు అధికారుల సమక్షమున వారి కీకార్యం చేయించుచున్నారు. నేటితో ఈ పని పూర్తియగును.

ఈ తాలూకాలో ఆహారకేంద్రములలో పనిచేయుచున్న కూలివారలకు ప్రభుత్వమువారు ధాన్యము నిచ్చుట నిలిపి మగవారికి 0-5-0, ఆడవారికి 0-4-0 వంతున కొక్కరికి నిచ్చుచున్నారు.

బళ్లారి పురపాలక సంఘము

బళ్లారి, నవంబరు 25:— నిన్నసాయంత్రం జరిగిన బళ్లారి పురపాలకసంఘ సమావేశములో, శ్రీ ముండ్లూరి గంగన్నగారు తమ సభ్యత్వమును, 8 నెలలవరకూ పన్నులను యివ్వని కారణముగా, కోలుపోయిరా అనెడి సమస్యను, పరిష్కారమునకై బళ్లారిజిల్లా జడ్జి గారికి రిఫరుచేయుటకు తీర్మానింపబడెను. చైర్మన్ డి. ఏ. రత్నప్పగారు అధ్యక్షత వహించిరి.

హైదరాబాదు ఆయుర్వేద కళాశాల

ఆంధ్రవిద్యార్థులకు బోధన మాతృభాషలో జరుగవలెను

హైదరాబాదు వైద్యులతీర్మానం

హైదరాబాదు, నవంబరు 22:— నిన్న సాయంకాలము నారాయణగిలాస్ భవనమునందు శ్రీ వైద్యాచార్య వైద్య హకీం నారాయణదాసుగారి అధ్యక్షతను స్థానిక ఆంధ్రఆయుర్వేద వైద్యుల సమావేశమైరి.

28 వ ఆంధ్రవైద్య సమ్మేళనమును హైదరాబాదునందు జరుపుటకును, నిజాం రాష్ట్రాంధ్రాయుర్వేద వైద్య సంఘమును శాశ్వతపరచే కార్యక్రమము నడిపించుటకు తీర్మానింపబడెను.

ఎనుబదిలక్షల ఆంధ్రులకు రాజధానియగు హైదరాబాదునందలి గవర్నమెంటు ఆయుర్వేదకళాశాలలో ఆంధ్రవిద్యార్థులకు ఆయుర్వేదమును మాతృభాషయందు బోధించుటకు సదుపాయములను కలిగించవలయునని ప్రభుత్వమువారిని కోరుచు మరియొక తీర్మానము ఆమోదింపబడెను.

ఈ సమావేశమునందు మండలి అధ్యక్షులు శ్రీ శతావధాని వేదాల తిరుమల వేంకటరామరాజ స్వామిగారు శ్రీ భిమగ్వర శాస్త్రి గారు మరికొందరు ప్రముఖులు మాట్లాడిరి.

రాయలసీమనిధి - ఆడిట్ రిపోర్టు

మద్రాసు, నవంబరు 27:— రాయలసీమ క్షామనివారణనిధి కోశాధికారి శ్రీ నరసింహ దేవర సత్యనారాయణగారిట్లు వ్రాయుచున్నారు:—

నిన్నటి దినం ఆంధ్రపత్రికలో ప్రకటింపబడిన రాయలసీమ క్షామనివారణనిధి ఆడిట్ రిపోర్టులో జిల్లాక్షామనివారణ సంఘముల అధ్యక్షులకు కివ్వబడిన మొత్తముల కూడికలు 3000 రూపాయలు తేడా వున్నది. హిందూపూరులో శ్రీ కొంతి భీమయ్యశ్రేష్ఠిగారివ్వబడిన మొత్తం రూ 8880 లు కాగా 5880 రూపాయలు కాదు ఆడిటు రిపోర్టులోని అచ్చుపొరపాటువల్ల ఈ ప్రమాదం ఏర్పడినది.

ఇండియన్ చైన్ అర్మ్సు సొసైటి

పైన పేర్కొనబడిన యాజమాన్యమున తేదీ 28 వ తేదీ సాయంత్రం 5-45 గంటలకు గోకుల్ థియేటరులో శ్రీమతి కోకిలంగారి గానకచ్చేరీ జరుగును.

రాకపోకలు

ఇండియా ప్రభుత్వ వాణిజ్యపరిశ్రమల శాఖ అడిషనల్ హెడ్ గారు నిన్న రాత్రి గ్రాండ్ ట్రంకు ఎక్స్‌ప్రెసులో చెన్నపురికి వచ్చిరి. వారు శ్రీనివాసరావుకు వెళ్లి తిరిగి మదరాసుకు పెక్సుటైలుబోర్డు చేమర్లాల కమిటీ సభకు అధ్యక్షత వహించుటానికి వస్తారు.

ది. బ, డా॥ ఏ. లక్ష్మణస్వామిముదలియారుగారు ఆంధ్ర మెడికలు సమావేశమునకు అధ్యక్షత వహించుటకు నిన్నరాత్రి గుంటూరుకు వెళ్లిరి.

ది. బ., సి. యస్. రత్నసభాపతిముదలియారుగారు నిన్న రాత్రి కొయంబత్తూరుకు వెళ్లిరి.

ఎ. ఆర్. పి. ఏర్పాటులు తగ్గించుట

ఎ. ఆర్. పి. శిబ్బందులను వచ్చేమటి తీరువందు తగ్గించుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరని తెలియుచున్నది. తూర్పుతీరమందు దొంగతనము చేయుదురు.

ఎం. ఎస్. సి. డిగ్రీలు

శ్రీ డి. శంకరనారాయణ, పి. వెంకటరావుగార్లు ఫిజిక్సులో పరిశోధనలు చేసినందున ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు వారికి ఎం. ఎస్. సి. డిగ్రీలు ఇచ్చుటకు నిశ్చయించిరి.

భార్య చనిపోతే తెలుపవలెనందుకు ఆరెస్టు

రెండు నెలలక్రితం భార్య చనిపోగా రేమను అధికారులకు తెలుపక రేమను కార్డు యుద్ధ ప్రకారం వారుకుంటున్నందుకు పోలీసులు మీకు ఎలాగా అనుమానిని ఇటాళి అరెస్టుచేశారు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మదరాసు, నవంబరు 27:—

(531 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)		
గ్రౌండ్ రకం మెషీన్ పప్పు	ఆఫీసురకం	
,, ,,	75-2-0	75-8-0
చేరు సెనగమూసె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చొక్కురకం		181-0-0
ఎక్స్‌పెల్లర్ (Inclusive of sales tax) Rs.		165-0-0
కొబ్బరియమూసె 38 పౌనులు గల డబ్బా 1-కి		స్టాకులేదు
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకు		210-0-0
పత్తి		
కొయ్యూరు	48-2-0	48-9-6

కావలెను

నాణ్యమైన సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతిపట్టణము, బస్తీలోను ఏజంట్లు కావలెను. ఏజన్సీమర్యాదులకు వ్రాసుకొనుడు.
The Federal (India) Cig Mfg. Co., (A.P.M) Lahore. F-2(2-85)

సంతానని రోధం

జస్టిస్ (రిజిస్టర్డు) సంతానని రోధానికి నిశ్చయమైన పొడవు. శాశ్వతంగా పోయుటకు రూ. 4/8/-; తాత్కాలికంగా పోయుటకు రూ. 2/8/-; జంబక్ (రిజిస్టర్డు) బుక్కుసావాన్ని మఖంగాను, నిశ్చయంగను కలుగజేస్తుంది. రూ. 3/8/- బాబులు యింగ్లీషులోనే వ్రాయవలెను.
W. DYE & CO.,
P. O. Ramna, Dacca (Bengal) A. P.

స్త్రీలు పురుషులను ఎట్లు వశపర్చుకొందురు

పురుషులు తమతోటివారి ఆదరణ ఎట్లు బడయగలరు

మీ కాలేయమునుంచి ప్రేగులలోనికి అనుదినము రెండుపింట్ల పైత్యరసము స్రవించనిచో, మీరు తినిన ఆహారము మీ ప్రేగులలో కుళ్లిపోవును. ఇది మీ శరీరమునంతను చెరచును. మీ నాలుక, చర్మము పచ్చ పరచును. మొటిమలు లేచును. కాంతివిహీనమైన కళ్లు. శ్వాసవాసనచేయును. రుచి తప్పును. అపానవాయువు ఉద్భవించును. తలతిరుగుడు. తలనొప్పి మొదలగునవి ప్రాప్తించును. మీరు చూచుట కసహ్యముగాను. దుర్వాసన చేయును. దీర్ఘరోగనాతత్వులుగుదురు. ప్రతివారు మీ వద్దనుంచి వెళ్లిపోదలంతురు.

విరేచనకారుణి పనిచేయవు. యేలవ అవి ప్రేగులకొసలను మాత్రము తడ్పును. అది మీలో కుళ్లిన కల్మషమును పోగొట్టదు.

పైత్యరసముయొక్క ప్రవాహమే యీ క్రుళ్లిన కల్మషమును పోగొట్టును. ఈ పైత్యరసమును ఎక్కువగా స్రవింపజేయు హానిరహితమైన మూలికల పొడరమే కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు. కార్టర్సులో రసభేదము లేదు. హానిరహితమయిన మూలికలసారమే గలదు. మీరు మీ అందమును తిరిగి సంపాదించుకొనవలెనన్న కార్టర్సు లిటిల్ లివర్ పిల్సును. నేటినుంచి ఆ విధానము ననుసరించి సేవించుడు. CARTER 40 M

పండిత నోరిరామశాస్త్రులవారి ఆయుర్వేద నిలయములో అన్ని ఆయుర్వేదౌషధములు దొరకును అన్నివ్యాధులకు చికిత్సచేయబడును. బెజవాడ.

THE TIME SHOP - BEZWADA.

వెస్టు ఎండ్ ఫినక్ లూబా గడియారములు, టైపోగ్రాఫియములు, సరసమయిన ధరలకు దొరకు స్థానము.

మరమ్మతులు గ్యారంటీగా చేయబడును.

ప్రొప్రైటరు: ఎం. మూనక చెరిమిలా పాదుడు.

మ్యాక్ బూల్ వాచ్ కంపెనీ,
బెజవాడ.

స్త్రీల సమస్తవ్యాధులను

"యుట్రో-వరిన్"

వాడి పూర్తిగా నివారించుకొనవచ్చును.

స్త్రీల సమస్తవ్యాధులను నిర్మూలించు ప్రపంచ ప్రసిద్ధి చెందిన బలవర్ధకౌషధము. డాక్టరులు ఎప్పుడూ దీనినే శిఫారసు చేయుదురు.

Agents:—ASSOCIATED SUPPLIERS, 86 B, Clive Street, Calcutta.

"శ్రీ చరకాశ్రమ"

తారణనామ సంవత్సర పంచాంగము

మామూలుగా అనేక ముఖ్యవిషయములలో అచ్చులోనున్నవి. కాగితము కరవుచేత మిక్కిలి కొలది ప్రతులమాత్రమే ప్రకటింపబడు చున్నవి. వర్తకులు వెంటనే ఆర్డర్లు పంపనియెడల కాపీలు దొరకుట దుర్లభము: పైజు 1/8 డెమ్మీ వల 100 పంచాంగములు 16 రూపాయలు మాత్రమే. నేడే ఆర్డరు పంపుడు.

చరకాశ్రమము :: గుంటూరు.

కావలెను

ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపితము) నొప్పు మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు తరపున మద్రాసు ప్రెసిడెన్సీ అంతటను, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలోను, ధాటీగలవైన పరతులపై ఏజంట్లు కావలెను.

పరములకు

ఎస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
చీఫ్ ఏజంట్లు,
బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటి లిమిటెడ్.
సేలం.

భారత్ బ్యాంకు లిమిటెడ్

హెడ్ ఆఫీసు: ఢిల్లీ

చైర్మన్: నేటి రామకృష్ణ డాల్మియా

ఇండియాలో దిగువచోట్ల అంతటా కూడా అన్నిరకాల ఆధునిక బ్యాంకింగు సౌకర్యములను యొసగును.

ఆగ్రా (బెలాగంజ్)	కలకత్తా (బుర్రాబజారు)	జమ్మూ (తవి)	మార్కెటు గాంధీ
ఆగ్రా (జోహ్రీబజారు)	కలకత్తా (పోర్టుఫీ)	రఘురియా	మొరాదాబాద్
అహమ్మదాబాదు	కాన్పూరు (సైగంజి)	రఘూన్సీ	ముల్తాన్ సిటీ
అజ్మీరు	కాన్పూరు (జనరల్‌గంజి)	జబల్‌పూరు	ముజఫర్ నగర్
అలీగఢ్	చాందీపూరు	జలంధర్ సిటీ	ముజఫర్ పూరు
అలహాబాదు	ఛాప్రా	కరాచి	నాగపూరు సిటీ
అలిఘర్	చినియాలీ	కట్ని	నాగపూరు (సింగ్వా కె)
అంబాలా కంటోన్మెంటు	కొచ్చిన్	ఖలోలి	నజీబాబాద్
అంబాలా సిటీ	కోయంబత్తూరు	ఖాంగాన్	పానిపట్టు
అమ్రోటి	డెహ్రాడూన్	ఖుర్జా	పాట్నా
అమృతసర్	ఢిల్లీ (దర్యాగంజ్)	*కింగ్సువే స్టేట్	పాట్నా సిటీ
అమృతసర్ (సుజిత్ మండి)	ఢిల్లీ (చౌరీబజారు)	కోటా	పెషావర్ సిటీ
ఆర్రాన్	ఢిల్లీ (సాదర్ బజారు)	లాహోర్ (మాల్‌రోడ్డు)	క్వెట్టా
*బన్‌డా	ఢిల్లీ (కొత్త)	లాహోర్ (మహాల్మిగేట్)	రాజకోట
బెంగుళూరు సిటీ	ఢిల్లీ (కాంప్లీ పాన్)	లాహోర్ కంటోన్మెంటు	రావల్‌పిండి
బెంగుళూరు కంటోన్మెంటు	ధంపూర్	లాహోర్ (అనార్కలీ)	లేవారి
బరైల్లి	ఫిరోజ్‌పూర్ కంటోన్మెంటు	లోహారు	రోహటక్
బాటాలా	ఫిరోజాబాదు	లక్నో (హజ్రాత్ గంజ్)	యాంకీ
బారాబంకీ	ఫైజాబాదు	లక్నో (అమీనాబాద్)	సహారన్‌పూరు
బీవార్	గయ	లాడియానా (కాపు)	సర్‌గోధా
బెనారెస్	ఘాజియాబాదు	లయాల్‌పూరు	సియాల్‌కోట
బెజవాడ	*గోండ	మద్రాసు (ఆర్మీనియన్ వీధి)	సికింద్రాబాదు (డక్కన్)
భాగల్‌పూర్	గోరఖ్‌పూరు	మధుర	సీతాపూరు
భిల్వారా	గుజ్రాన్‌వాలా	మద్రాసు (మాంటుమోర్డు)	మహమ్మదాబాద్‌పూరు
భివాని	హాపూరు	మౌన్ డి బహార్దిన్	సుక్కూర్
బీజపూర్	హత్రాస్	మాలీ (సబ్ ఆఫీసు కెనారెస్)	*టాండా
బొంబాయి (ఫోర్టు)	హిమ్మత్ నగర్	మీర్జాపూరు	తిరువిశాపల్లి
బొంబాయి (జవేరిబజారు)	హిస్సార్	ముక్తా	టిమారు
బులాన్‌షహర్	హోషియార్‌పూరు	మీరట్	ఉదయపూరు
కలకత్తా (క్లయివ్ వీధి)	హైదరాబాదు (సింధు)	మోగా	వార్ధా

దేశమంతటా యిరవై బ్రాంచీలు వ్యాపించుచున్నవి.

డిప్యూటీ మేనేజింగు డైరెక్టరు: రాజేంద్రకుమార్ జైన్

* యీ నెలాఖరులోగా యీ బ్రాంచీలు పని ప్రారంభించును.

దేశసేవార్థమై స్థాపింపబడిన దేశీయసంస్థ

పక్షవాతమున్నకు అమోఘమయిన
క్షీరబల 101 సార్లు ఆవర్తితము
ఆయువరము
వాడిచూడుడు. తృప్తి పొందుడు.
ఆయుర్వేదాచార్య ఎస్. మాధవమీనన్,
ఎ. ఎం. ఎ. సి. కళాసర్టిఫికేట్.
మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107 బ్రాడ్వే, మదరాసు.

తగ్గింపు ధరలు

గడియారాల దిగుమతి పూర్తిగా నిలిచిపోయినా మేము చవకధరలకే అమ్ముచున్నాము. భద్రతగల కాలం చూపుడు 5 సం॥ లు గ్యారంటీ. క్రోమియం కేసు రిస్టువాచి రూ. 16-8-0. గోల్డ్ రూ. 18-8-0, లేడీసైజు రూ. 20/- రోల్డు గోల్డు రూ. 25/- రెక్టాంగ్యులర్ రూ. 30/- శ్రేష్ఠమైనది. 4 జాయింట్లు గలది రూ. 35/- రోల్డు గోల్డు, 10 సం॥ గ్యారంటీ రూ. 38/- పోస్టేజి అ. 10/- ఏరంటికి ఆర్డరుయిచ్చినా పోస్టేజీఉచితము. H. DAVID & Co.,
(A. P.) Post Box No. 11424, Calcutta

కలరు కుంకము

సరస్వతి:—అమ్మలగూరూ! ఎప్పుడు లేని కళ నేడు మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటమ్మా అది.
లక్ష్మమ్మ:—పాపమ్మా! ఏమంటారూ! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారిక్కడ కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంచేత అకళ!
సరస్వతి:—ఆ అడ్రసు నాకుగూడ చెప్పుమా తెప్పించుకుంటాను.
లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు
144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

సప్లయికాకపోవుట దురదృష్టము
రాబిన్‌సన్స్
పేటెంటు బార్లీ

కాని నోకా వ్యాపార దిగుమతులు జరగుట కష్టముగా నుండుటచే అది సప్లయి కాజాలదు.
•
ఒక శతాబ్దికి పూర్వము నుండి వాడబడుచున్నది

సీసా రూ. 3-12-0 చొ॥ [illegible]

ఖటావ్ సన్ననినూలు, అల్లికదారము
విలువగలవిగానూ, నమ్మకమైనవిగానూ దేశమంతటా పేరుగన్నవి.
వినతుణగలవారందరూ 65 సంవత్సరములు నేతలో నాటిలేని ఖ్యాతి చెందిన ఖటావ్ మిల్లులో తయారగునూలు మాత్రమే కొంటారు.

ఖటావ్ మెకర్జి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ, లిమిటెడ్.,
K. M. 13 బొంబాయి 8.

రైతులపట్ల ప్రభుత్వ విధానం

శ్రీ రామచంద్రారెడ్డిగారి తీవ్ర విమర్శ

కృష్ణాజిల్లా రైతు మహాసభ తీర్మానాలు

(మా ప్రత్యేకవిలేఖరి)

గుడివాడ, నవంబరు 25:—

బాధ్యతారహితమైన నిరంకుశపు అడ్డెజరుల ప్రభుత్వమునకు రైతులకు మేలు చేయు తలంపు లేనేలేదనియూ, గుడిసెరకుల ధరలు అపారంగా పెరిగి నప్పుడు, ప్రభుత్వము చేయుచున్న అధికాహార ఉత్పత్తి ప్రచారమునకు ముఖ్యాంగమైన రైతులకు ప్రభుత్వమువారు రేమియూ సహాయము చేయకపోగా, ప్రజలు కొనెడి వస్తువులపైన్ను అధికంచేయుట వారికే చెల్లనదనియు శ్రీ బెజవాడ రామచంద్రా రెడ్డిగారు ఉద్రిక్త కంఠంతో ఇక్కడ జరిగిన కృష్ణాజిల్లా రైతు మహాసభలో ఉపన్యసించారు. జిల్లా మారుమూలలనుండి అనేక ముఖ్యంగా పల్లపు తాలూకాలనుండి రైతులు పుంఖానుపుంఖంగా స్థానిక సినిమాహాలుకువచ్చారు. రామచంద్రరెడ్డిగారి రాకకు రెండుగంటలకు పూర్వమే సినిమాహాలు రైతులతో క్రిక్కిరిసిపోయింది.

రామచంద్రారెడ్డిగారు ఈ సభ సమావేశకర్తయైన వడ్డి శోభనాద్రిగారు వెంటరాగా బెజవాడనుండి సుమారు 12 గంటలకు సభా సమావేశ స్థలమునకు వచ్చిరి. అప్పటికి రైతులు హాలు పట్టక వీరికాలపు చిక్కెండ ననుభవించుచూ, బయట నుంచున్నారు. దూరశ్రవణయంత్రములమర్చి ఉపన్యాసమును వినేందుకు సౌకర్యంచేసి సభానిర్వాహకులు దూరదృష్టిచూపారు. సభకు కామినేని లక్ష్మీనారాయణగారు అధ్యక్షత వహించారు. జయజయధ్వానములు మిన్నుముట్ట సభవారికి రెడ్డిగారు పరిచయపరుపబడిరి.

రెడ్డిగారు అచ్చమైన నెల్లూరు ఘరాణా రైతులాగ తెలుగులో ఒక గంటకాలముపన్యసించారు. ప్రభుత్వముయుద్ధములో జయించుటకు కాక, ప్రభుత్వము పాలేందుకుకూడా ముఖ్యాధారమైన రైతు కడగండ్లనుగూర్చి ప్రభుత్వమువారు అలసత్వమునుగూర్చి వీరు చెప్పినప్పుడు ప్రేక్షకులు చాలాఉద్రిక్తులైనారు. ఆగర్భ శ్రీమంతులను ఇంతవరకు ప్రభుత్వధర్మాలతో సౌహార్ద సంబంధాలుంచుకొని శ్రీ రెడ్డిగారు యితరైతుపక్షపాతిగా మాట్లాడేటప్పటికి మా జిల్లా రైతులుపుడకాంక్షితులైనారు. చాలామంది రైతులు వారి వారి కష్టాలను సభ్యులకు చెప్పుకొన్నారు.

తీర్మానములు

మహాసభలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదింపబడెను:—

రైతుల జీవితపుఖర్చులను, వ్యవసాయపుఖర్చులను విపరీతముగా పెరిగినందున, వాని నవధరించి దామాసాయానీ, ధాన్యవియ్యం ధరలనుగూడా ప్రభుత్వంవారు హెచ్చింపవలెను.

ఎరువులను సర్కారువారే దీసుకొని సరసమగు ధరలకు రైతులకు విక్రయింపవలెను. పులపలు మొదలగువానిని విసుమతిచేసుకొనుటకు రైతులకు సహకారస్టోర్సుకు అనుమతి నొసగవలెను. ఇతరువస్తువులను కంట్రోలు ధరలకు రైతులకు నిరాలస్యముగ అందజేయవలెను.

యుద్ధపత్రములు

ప్రతిరైతును శక్తి విచక్షణ లేకుండా "యుద్ధ ఋణపత్రములు" కొనవలెనని అధికారులు నిర్బంధించరాదు. రైతు తనశక్తిని బట్టి మనఃపూర్తిగా ఇచ్చిన అప్పును, మాత్రమే ప్రభుత్వమువారు తీసుకొనవలెను.

కమాండీరింగు

అధికారులు రైతునుండి ధాన్యం కమాండీర్ చేయుటకు పూర్వము పది దినముల నోటీసుకూడగి ఆలోపున రైతు అమ్ముకొనని పక్షమున మాత్రమే కమాండీర్ చేయవలెను.

రైతులకు సంబంధించినంత వరకైనను, కిరోసిన్‌ను స్టాంపుడ్యూటీల హెచ్చింపుల రద్దుపరచవలెను.

రిసెటిల్మెంటు శిస్తు హెచ్చింపుల రిమిషనును ఇటీవల వత్సరములలోవలె ఇకమీదటగూడ ఇవ్వవలెను.

మిలిటరీవియ్యంకు సివిల్ వియ్యంకు ధరలలోగల విపరీతమగు వ్యత్యాసమును తొలగింపవలెను. ఈ రెంటికి మధ్యను 1-కి 4, 5 అణాలకంటె ఎక్కువ భేదం వుండరాదు.

రైతునుండి కమాండీర్ చేయునపుడు రైతు పంటలో సగం రైతు ఖర్చులకు వదలి మిగతా సగంమాత్రమే ధాన్యంగా గాని వియ్యంగాగాని తీసుకొనవలెను.

యర్లు లోపు పొలంగల రైతువద్ద నుండి ధాన్యం కమాండీర్ చేయరాదు.

ఈ జిల్లాలో మూడును పారుదల సౌకర్యములను అభివృద్ధి పరుపవలెను. బుడమేటి స్కీము వెంటనే అమలు జరుపవలెను.

మిల్లు స్టాండర్డు బట్టను ఇప్పటివలె పురపాలక సంఘములుగల పట్నములకు మాత్రమే గాక, పల్లెటూళ్లకు గూడ అందుబాటు చేయవలెను. ఇందుకు గ్రామపరపతిసంఘములు నుపయోగించుకొనవలెను.

రాయలసీమలో తిండి లేక యెవ్వరు చావలేదు

ఆహారసమస్య పరిష్కారం: మద్రాసు ప్రభుత్వ సంకల్పం

దేవకోటలో గవర్నరుగారి ప్రసంగం

దేవకోట, నవంబరు 26:—

అన్నములేక రాయలసీమలో ప్రజలు మరణించిరనుమాట యెంతమాత్రము నిజము కాదని నేడు యిచ్చటి జరిగిన పౌరసభలో గవర్నరు సర్. ఆర్థర్ హోప్ గారు ప్రకటించిరి.

ఇంకను గవర్నరు యిట్లు చెప్పెన:—

రాజధానియందలి ప్రతివానికి తగినంత ఆహారము, బట్ట లభించునట్లు చూచుట ప్రభుత్వమువారి ప్రధమ కర్తవ్యమై యున్నది. ఎంత ఖర్చయినను లెక్కజేయక మద్రాసు ప్రభుత్వమువారు ఈ విధ్యుక్తమును నిర్వర్తించెదరు. రాజధానియందలి అన్ని మునిసిపాలిటీలలో నమొదటబియ్యము నకు, తరువాత యితర ఆహార పదార్థములకు మూడుమాసములలో రేషనింగు ప్రవేశపెట్టబడును. ఢిల్లీలో గవర్నర్లకు రాజప్రతినిధికి జరిగిన సంప్రదింపుల ఫలితముగా ఇకముందు ఒక జిల్లావారి స్వార్థపరత్వమువల్ల యేజిల్లాలోను ఆహారధాన్యముల కొరత యుండదని ఆశించుచున్నాను. అందుకు తగినంత ఆహారము, బట్ట సమకూర్చు ప్రభుత్వము వారి గావించుచున్న ప్రయత్నములకు వర్తకులు ఉత్పత్తిదార్లు తోడ్పడవలెనని యిందు మూలకముగా కోరుచున్నాను.

కీ॥ శే॥ రాజాశాండో

ప్రఖ్యాత ఫిలిం డైరక్టరు

కోయంబత్తూరు, నవంబరు 25:—

ప్రసిద్ధ ఫిల్మ్ నటుడును, డైరెక్టరును అగు శ్రీ పి. కె. రాజాశాండో నిన్నరాత్రి ఇచ్చట వారి స్వగృహమున మరణించిరి. వీరి వయస్సు 49 సం॥లు. టాకీలు రాకపూర్వ పెక్కు చలనచిత్రాలలో వీరు ప్రధాననటులుగ నుండిరి. ఉత్తరహిందుస్థానములో ప్రఖ్యాతనటకులుగ పేరుగాంచిన దాక్షిణాత్యులలో వీరే ప్రథములు. టాకీలు వచ్చిన పిమ్మట వీరు డైరక్టరుగ వుండి కొన్ని అరవం, తెలుగుటాకీలు తయారుచేసిరి.

కల్లుముంతలు మాకొద్దు

(1-వ పేజి తరువాయి)

లేకపోయిరి. మిగిలిన పార్టీల నాయకులు ముందుకు వచ్చి అధికారం స్వీకరించుటకు ధైర్యం లేకపోయింది. ఇప్పుడైనను వారి ఆట్టి ధైర్యం చూపి అందరు కలసి మంత్రివర్గం యేర్పరచకున్నచో నిరంకుశపాలన మధికమయి యితరన్న యెప్పుడన అశాంతియాలు జరుగగలవు.

విమర్శకులకు సమాధానం

సామి వెంకటాచలం చెట్టిగారు యీసందర్భమున హామీఉభయాసముత్తయ్య చెట్టిగారు గావించిన ప్రకటనలను ఖండించుచు, వారు రాజగోపాలాచారిగా రడ్డుండుటచే, తాము మంత్రిపదవులు స్వీకరించ లేకపోవుటనుట భావ్యంకాదనియు, తాము ప్రాణిధ్యం వహించిన ప్రజలయెడ తమవిధి నెరవేర్చుకోవలసి యున్నదనియు చెప్పిరి. ఇప్పుడైన వారు అడ్డెజరులకు స్వస్తి చెప్పి, తాము మంత్రిపదవులు స్వీకరించుట కేమి ఆటంకం గలదని అడిగిరి. ప్రజాప్రతినిధి ప్రభుత్వ మున్నచో మద్యనిషేధం తొలగించి యుండదనిరి. కనుక తిరిగి పార్టీ ప్రభుత్వం స్థాపించుటకు అందరు కృషిచేయాలని కోరిరి.

తీర్మానాలు

మద్యనిషేధాన్ని తొలగించుచు, దానికొరకై విధించిన వస్తువిక్రయం పన్ను ఎక్కువచేయు ప్రభుత్వచర్యనుఖండించుచు, మద్యనిషేధం వుంచి, పన్ను పూర్తిగా తీసేయాలి. లేదా ¼% చొ॥ పుంచాలని ప్రభుత్వంవారిని కోరుచు ఒక తీర్మానము, శాసనసభ్యులంతా తిరిగి మంత్రివర్గములను ఏర్పరుచుటకు కృషిచేయాలని కోరుతు ఒకతీర్మానం ఆమోదింపబడెను.

ఎస్. రామలింగేశ్వరరావుగారు తీర్మానములను బలపరచుచు, యీరోజుల లో గవర్నరులకు యిష్టంలేకున్నచో ఏపార్టీ మంత్రులన్నా బెంగాలు మంత్రివర్గం వలె తరిమివేయబడును గాని, వారి యిష్టంవచ్చినట్లు చేయ వీలుండదనియు, అందు చే యింకోపార్టీ మంత్రులుండినచో మద్యనిషేధం పోయేది కాదనుకోవడం భ్రమ అనియు, అందువలన ఆరోగ్యం జరిగింది గాన దానికి నిరసనం తెలిపి, యీ ప్రభుత్వానికి ప్రజాదరణలేదని చెల్లడిచేయుట మన విధి యనియు చెప్పిరి. ఎస్. వెంకటరంగ చెట్టి, సి. ఆదిశేషుగార్లు కూడ బలపరచిన పిమ్మట తీర్మానములు అంగీకరించబడెను.

గర్భముతో నున్నప్పుడు సహాయము

చాలామంది గర్భిణీ స్త్రీలు, వికారము వాంతులు మొదలైన వేవిళ్లవలన ఆకలి తగ్గుట, విరేచనబద్ధకము, పసరు, పండ్లు పుచ్చుట అను అకాల బాధలు పడుదురు వీటి కన్నింటికికారణము గర్భములోని బిడ్డ యొక్క అవసరములను ఒట్టి తల్లియొక్క శరీరములో కలుగు మార్పులే!

ఈ బాధల కన్నింటికిని ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను (Phillip's milk of Magnesia) వాడవలసినదని డాక్టర్లు గట్టిగా సిఫారసుచేయుచున్నారు. ఈమందు కడుపులోకూడుకొని వికారములను కలిగించు మన్ను ఆమ్లమును (Acid) కడుపులో అపాయకరమైన విధమును వాయువును (Gas) కలుగనీయకుండా అన్ని వికారములను కట్టిచివేయును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా పేగులను మెల్లగా కదిపి సరియైన స్థితిలో పెట్టి బాధ లేకుండా విరేచనములను కలిగించుచుండును. జీర్ణకోశమును చక్కబరచి శరీరస్థితిని మానపరచగలదు. పండ్లు తోమ కొనుటకు వుపయోగించినచో నోటిలోనుండ పండ్లను చెరుచు మన్ను ఆమ్లమును తక్షణమే నిరుచును. ఫిలిప్సు ఏవిధమైన అపాయము ఆలస్యము లేకుండా బిడ్డయొక్కయు తల్లి యొక్కయు ఆరోగ్యమును కాపాడును.

M-33V

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.
వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన ఔషధం.
టైఫస్, టైఫాయిడ్. ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.
వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.

టి. సి. యస్. గోల్డ్ మెటల్ సిని లోలకులు



జత 11 రు. 3/- 12 జతలవరకు వి. పి. ఖర్చు 10 అ
టి. సి. నాగలింగప్ప అండ్ కంపెని,
280, హాల్‌టాక్సీరోడ్డు, పార్కుటౌన్, మదరాసు.
ఏజెంట్లు:— శ్రీ కె. యస్. తిమ్మప్పశెట్టిగారు,
గోపుజారి బిల్డింగ్సు, విజయవాడ.

క్రొత్త జీవితము
అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీక్రొత్త విధానమువల్ల సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయాబెలిన్ 30 వత్సరాబ్దపుగొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచే సిఫార్సుచేయబడినది. తారతమ్య గరిమను (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ నక్కరను తగ్గించును

అన్నిచోట్లను మంచి కెమిస్టులవద్ద దొరకును.

DIAMELIN FOR DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్లు: అప్పా అండ్ కో, యెస్ప్లనేడ్, మద్రాసు.

దీర్ఘకాలము ఉపయోగింపదగిన
"హెచ్. ఎం. వి." హై ఫిడెలిటి సూదులు
● ఒక సూది చేత పెక్కు రికార్డులను పాడించనగును.
10 సూదులుగల పాకెట్ 1-కి వెల రూ. 2/4/-

సరస్వతీ పాకెట్ డిక్షనరి

బజారులో నున్న ఈ మాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి. ఇది చేతనున్నవారికి సాధారణముగా పెద్ద నిఘంటువులు అక్కర ఉండదు. హైస్కూళ్లలో చదువు బాలబాలికలకు, ప్రైవేటుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, మిరుల ఉపయోగకరము. పాకెట్టు సైజు. గ్లేజుకాగితాలు. 665 పేజీలు. గిల్టుకాలికో. వెల రు 1-8-0.
వివరములకు:—సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, ఆంధ్రదేశము.

ఆమె
పెరగటానికి
ఇది
తోడ్పడుతుంది



పిల్లలు చాగా పెరగడానికి, శరీరపుష్టిపం ఏర్పడడానికి విటోఫెరిన్ సాటిలేనిది. దీనిలో ఏ, డి విటమినులు; కొద్దిగా రాగి, మాంగనీసులు, కాల్షియము; భాస్వరము; సోడియం; పొటాషియం; మాల్టుభాగాలు, తేనెవున్నవి. ఇవన్నీ కలిసి పిల్లలు దృఢంగా, ఆరోగ్యంగా, హాయిగా ఉండడానికి అవసరమయిన ఆహారమపుకలవి. వారు ఇంపైన లక్షణాన్ని ప్రేమిస్తారు. కూడా.

I·T·L
విటోఫెరిన్
పెర్లింగ్ ఏజెంట్లు: బెన్ అండ్ కో. లిమిటెడ్.
VBN. 4-TG

చికాకు కలిగించి అవస్థపెట్టే ఆ చిన్న రోగాలతో స్త్రీలు ఇకమీదట బాధపడరాదు. శాంతి అశోక ప్రత్యేకంగా స్త్రీ వ్యాధులను నివారించడానికి తయారుచెయ్యబడ్డది; ఇందులో చేర్చిన ఓషధులలో స్త్రీల వ్యాధులను పోగొట్టడానికి పూర్వకాలంనుంచీ ఉపయోగింపబడుతూ వున్న అశోక కూడా చేరివున్నది. శాంతి అశోక సేవించడం నేడే ప్రారంభించి ప్రశాంతంలేనయిన ఆరోగ్యం పొందండి.

శాంతి అశోక
ఉత్తమ గర్భాశయ రోగనివారిణి
శాంతి కుటీరం, తణుకు, ప. గోదావరి
సోల్ ఏజెంట్లు:—శ్రీ కృష్ణా ఎనరల్ స్టోర్స్, తణుకు
SAK 6 TG

Edited. Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G.T. Madras.